ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Offices: Three Lines—72126

Regd. No. H/SD-6

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాజువల్	249 సెం. మీ. వరకు సెం. మీ.	16 4.40
కంట్రాక్టు	250 సెం. మీ. 12 నెలలకు	3.30
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు		5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.		4.40
ప్యానల్స్, క్యాజువల్		33.00
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలు		27.50

(సరీదార్లకు 20% అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్



సంపుటి : 14 సంచిక 219 • సికిందరాబాద్ 17—5—1974 శుక్రవారం • 4 పేజీలు : 14 పైసలు

రైల్వే సమ్మెలో రాష్ట్రపతి జోక్యానికి తిరిగి ప్రతిపక్ష నాయకుల విజ్ఞప్తి

ప్రభుత్వ వైఖరిలో ఎటువంటి మార్పులేని పరిస్థితి

త్వరలోనే సమ్మెదారులంతా పనిలోచేరి పోగలరని ఎ. పి. శర్మ విశ్వాసం

న్యూఢిల్లీ, మే 16 (పి టి ఐ)

ఈ వారంలో నేడు రెండవసారి ప్రతిపక్ష కార్మిక సంఘాల అగ్రనాయకులు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకునిరైల్వే సమ్మె ను మాన్పించడంలో తమ పలుకుబడిని ఉపయోగించాలని కోరారు.

సమ్మెకు పరిష్కారమార్గాన్ని కనిపెట్టే విషయంలో సరుగటు వెలువని అవలంబించాలని ప్రధానికి రాష్ట్రపతి సలహా ఇచ్చారన్న వార్తపట్ల కార్యాచరణ సమితి నేడు హర్షం ప్రకటించింది

చర్చల ద్వారా రాజీకి సిద్ధంగా ఉన్నామని కార్మికులు చేసిన ప్రతిపాదనను నిరాకరించినట్లయితే సమ్మె విరవధికంగా సాగగలదని కార్యాచరణ సమితి నేడు హెచ్చరించినది.

శ్రీ శర్మ ఆశాభావం

నేడు రాష్ట్రపతిని కలుసుకున్నవారిలో నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వేమెన్ అధ్యక్షుడు శ్రీ ఎ పి శర్మ, సోషలిస్టు నాయకుడు శ్రీ మధులిమాయి కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు ఎన్. ఎ డాంగే, ఎన్ కె. కృష్ణన్ ఉన్నారు

శ్రీ శర్మ, శ్రీ లిమాయి విడివిడిగా రాష్ట్రపతిని కలుసుకోగా డాంగే, కృష్ణన్‌లు కలిసి రాష్ట్రపతిని కలుసుకున్నారు.

శ్రీ ఎ. పి శర్మ తర్వాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అతి త్వరలోనే సమ్మె జరుగుతున్న రైల్వే సిబ్బంది పనిలోకి తిరిగివస్తారనే ఆశాభావం ప్రకటించారు

శ్రీ లిమాయి మాట్లాడుతూ రాష్ట్రపతితో 20 నిముషాలపాటు తాము అందించిన వివరాలు సారాంశాన్ని వెల్లడించడానికి నిరాకరించారు

బొంబాయి నుండి నేడు ఉదయం మరికొందరు కార్మిక నాయకులు కూడా రైల్వే సమ్మెలో రాష్ట్రపతి జోక్యాన్ని కోరడానికి ఢిల్లీకి ప్రయాణమై వెళ్ళారు వారిలో అఖిల భారత రేవు, నౌకా కార్మిక సమాఖ్య అధ్యక్షుడు శ్రీ యస్ ఆర్. కులకర్ణి, పశ్చిమ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ మజీదన్ కాలా పోలిసు కార్మిక నాయకుడు శ్రీ పటు దేశాయ్ ఉన్నారు శ్రీ యస్ ఆర్. కులకర్ణి శ్రీ మజీదన్ కాలా తరోజు సాయంత్రం రాష్ట్రపతిని కలుసుకుని చర్చలు జరిపారు.

ప్రభుత్వ వైఖరి యథాతథం

సమ్మెపట ప్రభుత్వ వైఖరిలో మాత్రం ఎటువంటి మార్పు కనిపించలేదు సమ్మె త్వరలోనే నీరుగారిపోతుందని ప్రభుత్వం నమ్మకంగా ఉన్నది.

టి యు సి, సి ఐ టి యు, హెచ్.యం ఎస్ హెచ్ ఎం పి .యు టి యు సి యు టి యు సి, (1) భారతీయ మజ్దూర్ సంఘ్ పతిపాదించిన నేడు కార్మిక సమావేశము మే 21న జేరీదారు సమసినికి నిరోధక దినం జరుపాలని, సమ్మె దారులపై ప్రభుత్వం గైకొంటున్న అక్రమ చర్యలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలని అనుబంధ సంఘాలను ఆదేశించినది.

సేవన్ మాస్టర్ అఖిల భారత సమ్మె అధ్యక్షుడైన శ్రీ నరసింగ్ నారాయణ్ పాండే నేడు రైల్వే కార్మికులందరినీ సమ్మె విరమించవలసినదిగా కోరారు

రైళ్ళ రాకపోకలు మెరుగు

గడచిన 24 గంటలలో వివిధ రైల్వే మండలాలలో పదివేల మందికిపైగా పనిలో వచ్చి చేరారని రైల్వే మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

సమ్మె తొమ్మిదవ రోజున అన్ని రైల్వే మండలాలలో పరిస్థితి మొత్తంమీద మరింత మెరుగైనదని ఆయన చెప్పారు.

అహమదాబాద్ ప్రాంతంలో 2500 మంది ఢిల్లీ డివిజన్‌లో 1500 మంది పనిలో చేరారు.

మొగల్‌సరాయ్‌లో మూడురోజుల తరువాత ఏర్పడుతున్నది. ఆయార్డ్‌లో నిన్న 93 గూడ్స్ రైళ్ళను సిద్ధపరచి పంపారు.

తూర్పు మండలంలోని రాజిగంజ్, రూరియా, కటిహార్ బొగ్గు గనులనుండి 8600 టాగన్ బొగ్గు రవాణా అయింది

అగ్నేయ రైల్వే ఉక్కు ప్లాంటుకోసం బొగ్గు, ఇనుప ఖనిజం, సున్నపురాయి

(మిగతా 2వ పేజీలో)

ప్రభుత్వ వైఖరిలో ఎటువంటి మార్పులేని పరిస్థితి

త్వరలోనే సమ్మెదారులంతా పనిలోచేరి పోగలరని ఎ. పి. శర్మ విశ్వాసం

న్యూఢిల్లీ, మే 16 (పి టి ఐ)

ఈ వారంలో నేడు రెండవసారి ప్రతిపక్ష కార్మిక సంఘాల అగ్రనాయకులు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకునిరైల్వే సమ్మె ను మాన్పించడంలో తమ పలుకుబడిని ఉపయోగించాలని కోరారు.

సమ్మెకు పరిష్కారమార్గాన్ని కనిపెట్టే విషయంలో సరుగటు వెలువని అవలంబించాలని ప్రధానికి రాష్ట్రపతి సలహా ఇచ్చారన్న వార్తపట్ల కార్యాచరణ సమితి నేడు హర్షం ప్రకటించినది

చర్చల ద్వారా రాజీకి సిద్ధంగా ఉన్నామని కార్మికులు చేసిన ప్రతిపాదనను నిరాకరించినట్లయితే సమ్మె విరవధికంగా సాగగలదని కార్యాచరణ సమితి నేడు హెచ్చరించినది.

శ్రీ శర్మ ఆశాభావం

నేడు రాష్ట్రపతిని కలుసుకున్నవారిలో నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వేమెన్ అధ్యక్షుడు శ్రీ ఎ పి శర్మ, సోషలిస్టు నాయకుడు శ్రీ మధులిమాయి కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు ఎన్. ఎ డాంగే, ఎన్ కె. కృష్ణన్ ఉన్నారు

శ్రీ శర్మ, శ్రీ లిమాయి విడివిడిగా రాష్ట్రపతిని కలుసుకోగా డాంగే, కృష్ణన్‌లు కలిసి రాష్ట్రపతిని కలుసుకున్నారు.

శ్రీ ఎ. పి శర్మ తర్వాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అతి త్వరలోనే

రాష్ట్రంలో గోధుమ వ్యాపార నియంత్రణ ఉత్తర్వు రద్దు

హైదరాబాద్, మే 16 (పి టి ఐ)

గోధుమ లోకు వ్యాపారాన్ని ప్రభుత్వపరంగా నిర్వహించాలనే నిబంధనను భారత ప్రభుత్వం విరమించుకున్నదృష్ట్యా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కూడా 1978 సంవత్సరపు ఆంధ్ర ప్రదేశ్ గోధుమ వ్యాపార నియంత్రణ) ఉత్తర్వును రద్దుచేసినది.

ఇకమీదట గోధుమవ్యాపారం నియంత్రణ 1964 సంవత్సరపు ఆంధ్ర ప్రదేశ్ ఆహారధాన్యాల వర్తకం లెసెన్సింగ్ ఉత్తర్వు క్రింద జరుగుతుంది. లోకు వ్యాపారస్తులు వెయ్యి క్వింటాళ్ల వరకు, చిల్లర వర్తకులు రెండువందల క్వింటాళ్లవరకు గోధుమను నిల్వచేసి ఉంచుకోవచ్చు.

విజయవాడ వద్ద నాలుగు ఫిష్ ప్లేట్లు తొలగింపు

హైదరాబాద్ మే 16 (పి టి ఐ)

విజయవాడ ఉదయం జనతా ఎక్స్‌ప్రెస్ ప్రయాణం మధ్యలో నాలుగు ఫిష్ ప్లేట్లు కొన్ని తొలగించి ఐదినట్టు నేటి ఉదయం కనుగొన్నారు.

పోలీసులు ఈ కేసుదర్యాప్తు ప్రారంభించారు. విజయవాడ సమీపంలోని కొండపల్లి వద్ద నిన్న ఒక విదేయుడైన గ్యాంగ్‌మన్‌పై 70 మంది దాడి చేసిన సంఘటనను పురస్కరించుకొని ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేశారు.

దక్షిణ మధ్య రైల్వేలో నేటి నుండి మరి నాలుగు ప్యాసెంజర్ రైళ్లు

సిబ్బంది హాజరీ పరిస్థితి గమనార్హంగా మెరుగయినట్టు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 16

దక్షిణ మధ్య రైల్వేలో రైళ్ల రాకపోకల పరిస్థితి మరింత మెరుగయినదని రేపటి నుండి నాలుగు ప్రయాణికుల రైళ్ళను రెండు వైపుల నుండి నడుపుతారని అధికార ప్రతినిధి నేడు తెలియజేశారు.

రాత్రి రైల్వే వర్క్‌షాప్‌లో ఈ రోజు పనికి హాజరయిన సిబ్బందిసంఖ్య మరికొంత పెరిగినది. దీనితో పని చేసే 3900 సిబ్బందిలో ఈ ఉదయం ఏడు గంటల వరకు 16 వందలమందికి డ్యూటీకి హాజరయినారు. రైల్‌నిలయంలో నిన్న 84—5 సిబ్బంది డ్యూటీకి హాజరయినారు సికిందరాబాద్ డివిజన్‌లో 90.8 శాతం విజయవాడ డివిజన్‌లో 74—1 శాతం ఉద్యోగులు డ్యూటీలో చేరారు.

రైల్వే సమ్మె సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్‌లో జరిగిన అరెస్టుల సంఖ్య 828కు పెరిగింది నిన్న హైదరాబాద్‌లో రోడ్డు రవాణా కార్పొరేషన్ సిబ్బంది సమ్మె సందర్భంగా ఇరవైమంది అరెస్టు చేసారు కారు ఒక బస్సుపై రాళ్ళు రువ్వి దాని అద్దాలను పగులగొట్టారు

రేపటి నుండి హైదరాబాద్ పూరీ ప్యాసింజర్ విజయవాడ వరకు కాచిగూడా మచ్లీపట్నం, సికిందరాబాద్ కర్నూలు, సికిందరాబాద్ రాయచూర్ ప్యాసింజర్ ప్రయాణాన్ని రెండు వైపుల నుండి నడుపుతారు కలుపుకుంటే దక్షిణ మధ్యరైల్వేలో 178 ప్యాసింజర్ రైళ్ళు నడుస్తున్నట్లు లెక్క. నిన్న 339 గూడ్స్‌బండ్లు నడిచాయి.

హైదరాబాద్‌లోను విజయవాడ సమీపంలోని జగ్గయ్యపేటలోను పెట్రోలు డీజిల్ కిరసనాయిలు నిలవలు బాగానేఉన్నాయని అధికార ప్రతినిధి తెలియజేశారు. రైళ్ళ ద్వారా ఆహార ధాన్యాలు బొగ్గు సరఫరా జరుగుతున్నదని, రాజమండ్రి నుండి ఢిల్లీకి మామిడిపండ్ల స్పెషల్ రైలును నడుపడానికి కూడా రైల్వే అధికారులు ఏర్పాటు చేశారు

షోలాపూర్ డివిజన్‌లో 99 శాతం సిబ్బంది, హుబ్లీ డివిజన్‌లో 93 శాతం సిబ్బంది డ్యూటీకి హాజరయినారు.

అగ్నేయ రైల్వేలోని విశాఖ డివిజన్‌లో సమ్మె చేస్తున్న రైల్వే సిబ్బంది 38 శాతం ఉన్నారు.

గెరిల్లా స్థావరాలపై ఇజ్రేల్ దాడులు

బీరుట్ మే 16 (ఎ.ఎస్ పి)

36 ఇజ్రేలీ ఫాంటమ్ యుద్ధవిమానాలు నేడు లెబనాన్‌లో పాలస్తీనా శిబిరాలపై బాంబులు కురిపించాయి. ఈ దాడులు 20 నిమిషాలపాటు సాగినవి. ఈ శిబిరాలలో 3 వేల మంది పాలస్తీనా శరణార్థులు ఉంటారు. అయితే ఈ దాడులలో జనసమ్మర్దం జరిగిన ప్రదేశాలపై అందలేదు.

యు. పి. ఆరోగ్యశాఖ మంత్రి రాజీనామా

లక్నో, మే 16 (పి టి ఐ)

ఉత్తర ప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ శాంతిగ్రామ్ జైస్వాల్ ఆరోగ్యకరణాలవల్ల రాజీనామా చేశారు. మంత్రిమండలి సమావేశం లేకపోతే ఢిల్లీ వెడుతున్నారు. అక్కడ ఆయన అధిష్ఠానవర్గంతో సంప్రదిస్తారు.

నేషనల్ ఫెడరేషన్ కోర్కెల తక్షణ అమలుకై విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 16 (పి టి ఐ)

రైల్వే సిబ్బంది నేషనల్ ఫెడరేషన్ డిమాండ్లను ఏ మాత్రం ఆలస్యం లేకుండా అమలు జరపాలని నేషనల్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె హెచ్. ఖుదాబక్ష్ నేడు ప్రభుత్వాన్ని కోరారు

పని గంటల విషయంలో మినహాయింపు నిబంధనను ప్రభుత్వం ఇదివరకే అంగీకరించినదని, ప్రాంతీయులలో పనిచేసే కార్మికులకు దినసరి రైల్వే రేటు పెంచడానికి కూడా ప్రభుత్వం అంగీకరించినదని శ్రీ ఖుదాబక్ష్ అన్నారు ఆహార ధాన్యాలు నిల్వచేసిన వస్తువుల సరఫరా సమస్యకు అత్యధిక ప్రాధాన్యమిచ్చి పరిశీలించాలని ఆయన అన్నారు

ప్రయాణికుల రద్దీ, బడ్జెట్ కేటాయింపులు పెంచవలసిన అవసరం ఉందని శ్రీ ఖుదాబక్ష్ అన్నారు

'కేరళ మంత్రివర్గం రాజీనామాచేసే ప్రశ్న ఉత్పన్నం కాలేదు'

హోమ్‌మంత్రి కరుణాకరన్ ప్రకటన

మద్రాస్, మే 16 (పిటిఐ)

కేరళలో సంక్షేమ మంత్రివర్గం రాజీనామా చేసే విషయం ఇప్పుడు ఉత్పన్నం కాదని కేరళ హోమ్ మంత్రి శ్రీ కె కరుణాకరన్ నేడిక్కడ విలేకరులతో అన్నారు

మనకలీగ్‌లో తిరుగుబాటు వచ్చినికి చెందిన అసంతృప్త విధాన సభ సభ్యులు తాము పక్షపాత స్థానాలలో మార్పు నడగలిగినట్లు విధాన సభ స్పీకరుకుగానీ, గవర్నరుకుగానీ ముఖ్యమంత్రికిగాని ఇంతవరకు తెలియచేయలేదని శ్రీ కరుణాకరన్ ఢిల్లీకి వెడుతూ ఇక్కడ విమానాశ్రయంలో ఆగినప్పుడు విలేకరులకు పైవిధంగా చెప్పారు

రైల్వే సమ్మె వల్ల కేరళలో అహార పరిస్థితి ప్రధానం గురించి ప్రశ్నించగా, అది పెద సమస్యకాదని, ఆహార ధాన్యాల కార్పొరేషన్ అధ్యక్షుడైన రాష్ట్రంలోను, పొరుగు రాష్ట్రాలయిన తమిళనాడు, కర్ణాటకలోనూ ధాన్యం నిల్వలు తగినంతగా ఉన్నాయని ఆయన చెప్పారు

వెల్లూరు ఆస్పత్రిలో కామరాజ్, నిజలింగప్ప ఆకస్మిక సమావేశం

వెల్లూరు, మే 16 (పి టి ఐ)

శ్రీ జయ ప్రకాశ్‌నారాయణ్ యోగక్షేమం విచారించడానికి నిన్న ఇక్కడి క్రిస్టియన్ మిషన్ ఆసుపత్రికి వచ్చిన పతిపక్షకూటం నాయకుడు శ్రీ కామరాజ్ తమ పార్టీకి చెందిన మరో ముఖ్యుడైన శ్రీ నిజలింగప్పను కలుసుకోవడం తటస్థించింది.

శ్రీ కామరాజ్ వచ్చినప్పటి శ్రీ నిజలింగప్ప కూడా శ్రీ జయ ప్రకాశ్‌ను చూడడానికి ఆసుపత్రికి వచ్చి సుమారు 20నిమిషాలసేపు మాటాడుకొన్నారు.

యుగోస్లావియాకు యావజ్జీవ అధ్యక్షుడుగా టిటో ఏకగ్రీవ ఎన్నిక

బెల్గ్రేడ్, మే 16 (యు పి ఐ)

యుగోస్లావియా కొత్త రాష్ట్రపతి మండలి నేడిక్కడ సమావేశమైనప్పుడు టిటోను దేశానికి యావజ్జీవ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

81 సంవత్సరాల వయస్కుడైన టిటో ఈ సంవత్సరంలో కుప్పగా ఒక వస్త్రంగా దేనూ అభివృద్ధిపథంలో యుగోస్లావియా పటుతరంగా సాగిపోగలదని అన్నారు.

ఎటి పరిస్థితిలోను రాజీనామా ఇవ్వనని నిక్సన్ ప్రకటన

వాషింగ్టన్, మే 16 (పి టి ఐ)

ఎటి పరిస్థితులలోను రాజీనామా చేయడం కాని, తాత్కాలికంగా అధ్యక్ష పదవి నుండి వైదొలగడం కాని నిక్సన్ చేయబోరని నేడు పత్రికా మిత్రులకు ఒక ఇంటర్వ్యూలో చెప్పినట్టు నివేదిక.

తనను అభిశంసించ డానికి జరిగే ప్రయత్నాలను పూర్తి శక్తి వినియోగించి ప్రతిఘటించ డానికి నిక్సన్ సంకల్పించారు

భారత,బంగ్లాదేశ్ మధ్య సరిహద్దు నిర్ధారణ ఒప్పందంపై సంతకాలు

ఫరక్కా బరాజ్ సమస్య పరిష్కార మార్గాలపై ఉభయదేశాల ప్రధానుల మధ్య అవగాహన

న్యూఢిల్లీ మే 16 (పి టి ఐ.)

సరిహద్దు గుర్తింపు ఒప్పందంపై సంతకాలు చేయడం, ఫరక్కా బరాజ్ సమస్య పరిష్కారానికి గతంలో వెలువడిన తర్కంపై ఒక అవగాహనకు రావడంద్వారా "ఒక తరం కాలంలో పరిష్కారానికి అందకుండా పోయిన" సమస్యల పరిష్కారానికి సంబంధించి భారత్, బంగ్లాదేశ్‌లు నేడు ప్రధానమైన నిర్ణయాలు ప్రకటించాయి.

"ఉభయదేశాల పయోజనాలకూ అనుగుణంగా ఉండేటు, స్నేహ సహకారాల దృక్పథంతో చిక్కులను తొలగించుకోగలిగేటు"గా ఫరక్కా బరాజ్ సమస్యను ఒక అవగాహనతో పరిశీలించడం అవసరమని ఉభయదేశాల ప్రధానుల మధ్య తీర్మానంగా చర్చలు సాగిన అనంతరం అంగీకారం కుదిరింది

సంయుక్త ప్రకటనపై మరికొన్ని వివరాలు

షాంతు వంతకాలు ఒడుగుతాయనేంతవరకు అ చర్చలు సాగాయి

సరిహద్దుల గుర్తింపుపై కుదిరిన ఇప్పుడు వివరాలను వెలడించలేదు అయితే బంగ్లాదేశ్‌లో 1208 పైగాలు భారత సరిగాలు, మనదేశంలో 708పైగా కలు బంగ్లాదేశ్ పరిగణాలు, ఇంకా గుర్తించవలసిన ఉన్న 160 లోపిటర్ల సరిహద్దులకు సంబంధించే ఆ ఒప్పందం కుదిరి ఉంటుందని భావిస్తున్నారు సమగ్ర ఇలాకాకు సంబంధించిన సరిహద్దుల విషయంకూడా ఆ ఒప్పందంలో ఉన్నట్లు సూచనలు వచ్చాయి

ఢాకా వెళ్ళేముందు ముజీబ్ చెప్పినట్టు ఈ ఒప్పందంవల్ల ఉభయదేశాల మధ్య "స్నేహ సంబంధాలు అవగాహనపెంపొందగలవు" "మాకు బాగా సంతోషమూ, సంతృప్తి కలిగాయి అనేక సమస్యలపై మాకు ఏకాభిప్రాయం కుదిరింది" అని సంయుక్త ప్రకటనపై సంతకాలు జరిగిన అనంతరం ఇందిరాగాంధీ సమక్షంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ముజీబ్ చెప్పారు

ఉభయదేశాల ప్రధానులూ సంయుక్త ప్రకటనపైన సరిహద్దు గుర్తింపు ఒప్పందంపైన మంత్రివర్గానికి చెందిన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు శ్రీయుతులు స్వరణ్‌సింగ్, జగజీవన్ రామ్ వి వి జలన్, ఫకరుద్దీన్ కూడ ఉన్నారు. రాష్ట్రపతి భవనంలోని అశోకా హాల్‌లో మధ్యాహ్నం 1-42 గంటలకు అ సంతకాలు జరిగాయి.

నేడు ఉదయం 9 గంటలకే సంతకాలు జరగవలసి ఉన్నది అయితే, సరిహద్దు గుర్తింపు ఒప్పందానికి తుది మెరుగులు దిద్దుతూ ఉండడంవల్ల సంతకాలకు ఆలస్యమైట్టు తనిపిస్తున్నది దానివల్ల ముజీబ్ తిరుగు ప్రయాణంకూడా ఆలస్యమైనది

సంయుక్త ప్రకటనపై, సరిహద్దుల గుర్తింపు ఒప్పందానికి తుదిమెరుగులు దిద్దుతున్న సమయంలో, దీర్ఘ కార్మిక ఆర్థిక సహకారం బంగ్లాదేశ్‌కు రుణ సహాయం ఉభయదేశాల మధ్య రాజకీయ సంబంధాలు

(మిగతా 2వ పేజీలో)

ఢాకా ఆకాంక్షను చైనా అవగాహనచేసుకోవాలని ముజీబ్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 16 (పి టి ఐ)

ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వానికై 7 కోట్ల 50 లక్షల బంగ్లాదేశ్ ప్రజల ఆకాంక్షను చైనా అవగాహన చేసుకోవాలనే ఆశాభావాన్ని బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్‌రహమాన్ నేడు వ్యక్తం చేశారు

ఢాకాకు బయలుదేరే ముందు పత్రికా విలేకరులతో మాటాడుతూ ముజిబుర్ రహమాన్ బంగ్లాదేశ్ దరఖాస్తును ఇంతకు కితం చైనా వీటో చేసినదని ఇప్పుడు చైనా వైఖరిలో మార్పు సూచనలు ఉన్నాయో లేవో తాను ఊహించలేనని అన్నారు. బంగ్లాదేశ్ పట్ల అక్కసును చైనా అవగాహన చేసుకోవాలని మాత్రమే తాము కోరుతున్నామన్నారు ఆయన.

ఘనంగా వీడ్కోలు

బంగ్లాదేశ్ ప్రధాని శ్రీ షేక్ ముజిబుర్ రహమాన్ ఐదు రోజులపాటు మన దేశం సందర్శించిన అనంతరం నేడు ఢాకాకు బయలుదేరి వెళ్ళారు వెళ్ళేముందు వారికి ఆయనకు మనమైన వీడ్కోలు ఇచ్చారు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మంత్రివర సహచరులూ, పార్లమెంటు సభ్యులు ఢిల్లీ విమానాశ్రయంవరకు వచ్చి శ్రీ ముజిబుర్ రహమాన్‌కు వీడ్కోలు ఇచ్చారు.

భారత-బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటనపై సంతకాలు చేసిన వెంటనే శ్రీ ముజిబుర్ రహమాన్ రాష్ట్రపతి భవనం నుండి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో పాటు విమానాశ్రయానికి వెళ్ళారు.

వీడ్కోలు సందర్భంగా మిలిటరీబ్యాండ్ ఉభయ దేశాల జాతీయ గీతాలు ఆలాపిస్తుండగా ఆయన సైనిక వందనం స్వీకరించారు.

బంగ్లాదేశ్ విమానానికి దారినికి చెందిన ప్రత్యేక విమానంలో బంగ్లాదేశ్ శ్రీ ముజిబుర్ రహమాన్ విడ్కోలు కాంక్షకు చెలగుంటల ఆలస్యంగా నేటి మధ్యాహ్నం 2.40 గంటలకు బంగ్లాదేశ్‌కు తిరుగు ప్రయాణమై వెళ్ళారు.

ప్రధానితో ఇంటర్‌వ్యూకు 9 మంది ప్రతిపక్ష నాయకుల ప్రయత్నం

సమ్మెకొనసాగడానికి బాధ్యత ప్రభుత్వానిదేనని కార్యాచరణ సమితి ప్రకటన

న్యూఢిల్లీ, మే 16 (పి టి ఐ)

రాష్ట్రపతి సలహాను పాటించి, సమ్మె చేస్తున్న రైల్వే సిబ్బందితో చర్చలు జరిపి వారి కోర్కెలను పరిష్కరించాలని కార్యాచరణసమితితోపాటు అనేక ప్రతిపక్ష పార్టీలనాయకులు, కార్మికసంఘాల నాయకులు కూడా ప్రభుత్వానికి నేడు విజ్ఞప్తి చేశారు

రైల్వేసిబ్బంది ఆందోళనను సమన్వయపరచడానికి ఏర్పాటైన జాతీయ సమన్వయ సంఘం సమావేశంలో పాల్గొన్న తర్వాత తొమ్మిదిమంది ప్రతిపక్ష నాయకులు ఒక ప్రకటనలోనూ సమ్మె పరిస్థితిపై తమ అభిప్రాయాన్ని ప్రధానికి తెలిపి ఆమెను ఒప్పించడానికి లేదు తమకు ఇంటర్‌వ్యూ ఇవ్వవలసినదిగా కోరారు.

విజ్ఞాపనపై సంతకాలు చేసినకొమ్మిదుగురు నాయకుల పేరు ఇవి. శ్రీ యస్ ఎన్ మిశ్రా పాతకాంగ్రెస్, శ్రీ భూపేష్ గుప్త (సి పి ఐ) శ్రీ సమరముఖర్జి మార్క్సిస్టు, శ్రీ దీక్షిత్ చౌదరి ఆర్ యస్ పి) శ్రీ మధుదండావతే శ్రీసమర్ గుహ (యస్ పి) శ్రీ యల్ కె అద్వానీ, డబ్ల్యు.డి తేగి

(అనంతం) శ్రీ రవీంద్ర వర్మ యస్ పి

కార్యాచరణ సమితి ఒక ప్రకటనలోనూ ఇక సమ్మె కొనసాగుతున్నందుకే దానికి బాధ్యత చేపడుతూ చర్చలు జరపడానికి అంగీకరించని ప్రభుత్వానిదే అవుతుందని పేర్కొన్నది

రాష్ట్రపతి సలహా ఇచ్చినట్టుగా చర్చలను పునః పారంభించడానికి ప్రభుత్వం చర్చలు తీసుకుంటున్న సూచనలేమీ ఇంతవరకు కానరానందుకు కార్యాచరణసమితి విచారాన్ని ప్రకటించినది

సరుగటు రోజున సహకరించవలసినదిగా ప్రధానికి రాష్ట్రపతి సలహా ఇచ్చారన్నవార్త పట సమితి హర్షం ప్రకటించినది

విన్నవి ఒడ్ తర్వాత రైల్వే సమ్మె కొత్త మలుపాన్ని చేరుకున్నదని సమితి ప్రకటించినది చర్చలకు మేము సిద్ధంగా ఉన్నామని చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం అంగీకరించలేదని కాబట్టి సమ్మె కొనసాగించడం తప్ప మాకు మరో గత్యంతరం లేదని ప్రజలు గుర్తిస్తారని ఆశిస్తున్నాము సెక్యూరిటీ, పారిశ్రామిక సెక్యూరిటీ, శిక్షణలో ఉన్న సిబ్బంది, రిటైరయిన పనివారిలో కొన్నిచోట నడపడానికి యత్నించింది పయోజనం శూన్యం అని కార్యాచరణసమితి ప్రకటించినది

నిరాహారదీక్షవల ఫెర్నాండెజ్ 4 కిలోల బరువు తగ్గినటు వెల్లడి

న్యూఢిల్లీ మే 16 (పి టి ఐ)

తిహార్ జైలులో ప్రస్తుతం నిరాహారదీక్ష చేస్తున్న శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్‌ను, రైల్వే సిబ్బంది బోనస్ జాతీయ సమన్వయ సంఘ సభ్యులు మరి ముగురిని వైద్యుల పరీక్షించారని ఒక్కొక్కరు నాలుగు కిలోల బరువు తగిలోయారని జాతీయ సమన్వయ సంఘ కార్యాచరణ సమితి నేడు ప్రకటించినది.

సమ్మెచేస్తున్న రైల్వే సిబ్బందిని వారి కుటుంబాలను ప్రభుత్వం హడలకొట్టుతున్నందుకు నిరసన సూచకంగా శ్రీ ఫెర్నాండెజ్, మరి ముగురు సభ్యులు సోమవారం నాటి నుండి నిరాహారదీక్ష జరుపుతున్నారని కార్యాచరణ సమితి నేడు జారీ చేసిన ప్రకటనలో చెప్పినది.

శ్రీ ఫెర్నాండెజ్ పశ్చాత్తాప నిరాహారదీక్ష ఆశయాన్ని కేంద్ర ట్రేడ్ యూనియన్ నాయకులు ప్రశంసిస్తూ నిరాహార దీక్షను విరమించాలని వారికి విజ్ఞప్తి చేశారు.

పరులపై లడుపు, ఉత్పత్తి హెచ్చింపు తక్షణ సమస్య

ఆందోళనలకు ఆర్థిక చిక్కులే అసలు కారణమని ప్రధాని ఇందిర ప్రకటన

న్యూఢిల్లీ, మే 16 (పి టి ఐ)

ధరలను అదుపులో ఉంచడం, ఉత్పత్తిని పోత్సహించడం అన్నవి ఆందోళనలలో కొంతకు కొంత సుస్థితిని సాధించడానికి దేశం ఈరోజు ఎదుర్కొంటున్న తక్షణ సమస్య, అత్యంత ప్రధాన సమస్య అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చెప్పారు

దాన్ని సాధించడానికి ఆర్థిక చిక్కుల వల్లనే రాజకీయ ఉద్యమాలు ఆందోళనలు ప్రారంభమై మరింత ఆందోళన సాగించాలనే తాపత్రయపడుతూ ఉంటారు. కాని పరిస్థితులు కష్టంగా లేనట్లయితే వారికి మద్దతు లభించదు అని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న ఇదరు బంగ్లాదేశ్ అర్థిలిస్టులకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు

ప్రైవేటు రంగంలోకానీ ప్రభుత్వ రంగంలోకాని పారిశ్రామిక సంస్థల నిర్వహణాదికారుల సామర్థ్యం పెరుగుచుండడం ఉత్పత్తి హెచ్చింపు ఈనాడు తక్షణావసరమని, ప్రభుత్వ రంగం సంస్థల నిర్వహణ అనేది మెరుగు పరచడానికి సాయశక్తులా కృషి జరుగుతున్నదని అమె చెప్పారు

పరిశ్రమాభివృద్ధిమీద అభివృద్ధి క్షీణించిన తరంగా ప్రయోజన పొందని, విశేషంగా ధనం ఆర్జించిన ప్రైవేటు పారిశ్రామిక వేత్తలు పందవర పదార్థాలపట్ల తమ వ్యతిరేకతను విడనాడడంలేదని కొన్ని ప్రశ్నలకు చెప్పిన సమాధానాలలో శ్రీమతి ఇందిరాగాంధీ వివరం ప్రకటించారు.

ప్రభుత్వ రంగంలోనే ప్రైవేటు పరిశ్రమలు నిర్వహణ దక్షతగా ఉదినేవాటిలాగ పూర్తిగా నష్టకారణి ఉదాహరణకు జనతా మిల్లులే ప్రత్యక్ష నిదర్శనమని అమె అన్నారు

ఉత్తత్తి పనరులను సమాజహితం చేయడమనే కృషికి సత్ఫలితాలు పయోజనాలు కలుగుతాయని ఆశిస్తున్నారా అని అమెను నిలదీశారు భారత దేశంలోనూ మరోచోటనూ అమెప్పుడూ ఉదినే ఉన్నది అయితే స్వప్రయోజనాలకు అనేమాటను పంచుకుంటే అర్థంలో వాడుతున్నాము ఏదో లేనైనా తాన్ని ప్రయోజనాలను కాపాడుకోవడం అనేవి ఇప్పుడు వారు సంపన్నవర్గంలోనే కాక కష్టంలేదు ఇతరులు కూడా ఉంటారు. మార్పు లేదా పరిస్థితి నవల్ల ఉన్నది కోల్పోయి తమకు ఏదో రూపంలో హాని కలుగుతుందని భయపడుతుంటారు అని శ్రీమతి ఇంది

(దమాని ఆనంద నామ సంవత్సర వైశాఖ శుక్ల దశమి ఉదయం గం. 6.[illegible] నుండి తదుపరి ఏకాదశి మధ్యాహ్నం గం. 8.50 నిముషాల వరకు తత్పశ్చాత్ పూర్వాహ్ణం ద్వాదశి పర్యంతం సాయంత్రం గం. 6.50 నిముషాల నుండి గం. 8.30 నిముషాల వరకు.

దినమంతయు సర్వ వ్యాపారములకు శుభము.

ఉదయం కొత్త వ్యాపారము ప్రారంభము మునకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ గృహ వసతియందు మార్పులకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు క్రీడారంగ సంబంధ విషయములకూ ఇహ రంగసభలకూ శుభము.

వ్యాపారరంగం కొంచె బంగారము సాధనలు స్థిర్ధర పెచ్చును. కూనెలు, నూనె గింజలు, ప్రతి, అనువారి యలా లాభముగా నుండును.

ఆంధ్ర భూమి

శుక్రవారం, 17 మే 1974

విపరీత సంఘీభావం

బుధవారం నాటి "భారత్ బంద్" పాక్షికంగా మాత్రమే జరిగింది:- విఫలమైందని ప్రభుత్వం సంతోషిస్తే, జయప్రదమైందని "బంద్" పియులు సంతోషించారు:- అశాంతి వాదులకు సదుం విండిన సీసా సగమైనా నిండిందని సంతోషం కలగజేస్తుంది:- బంద్ నిర్వాహకుల మనస్తత్వం కూడా అలాగే ఉంది:- బంద్ పిలుపునిని పరవశంతో అందులో పాల్గొన్న వర్గాలను కొంచెం పరిశీలించాలి:- జాతీయంచేసిన బ్యాంకుల సిబ్బంది, జీవితబీమా కార్పొరేషన్ సిబ్బంది, ప్రభుత్వరంగంలోని పారిశ్రామిక కార్మికుల బృందాలూ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులూ, సమధికోత్సాహంతో "బంద్"లో పాల్గొని సమ్మె చేస్తున్న రైల్వే సిబ్బంది పట్ల తమ సంఘీభావాన్ని మాటుగా వ్యక్తం చేసారు:- అంతే, చిన్న గమనిక:- ఈవర్గాల వారందరికి చీటికి మాటికి సమ్మె చేయడం చాలా సరదా:- వాళ్లు పని చేసేసమయం కంటె సమ్మె చేసే కాలమే ఎక్కువ:- వీళ్లు సమ్మెలపట్లనే సంఘీభావం ప్రదర్శిస్తారుగాని, దేశంపట్ల సంఘీభావాన్ని ప్రదర్శించినట్లు దాఖలా ఇంతవరకు ఒక్కటైనా కానరాదు:- రైల్వే కార్మికులకు అండగా నిలబి ప్రభుత్వాన్ని చూసి జబ్బలు చరచిన ఈ వర్గాల వారందరూ ప్రభుత్వరంగానికి చెందడం గమనించవలసిన విషయం:- ఇవాళ దేశంలోని "తెల్లచొక్కా" ఉద్యోగులందరిలోనూ అత్యధిక వేతనాలు అనుభవిస్తున్నది జాతీయం చేసిన బ్యాంకుల సిబ్బంది జీవితబీమాకార్పొరేషన్ సిబ్బంది:- వాళ్ళ తరువాత కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు వస్తారు:- రైల్వే సిబ్బంది సరేసరి:- వీరందరూ కలసి ఉద్యోగుల వ్యవస్థలో అగ్రవర్ణాలు:- సంఘంలోని అనేకానేక వర్గాలకంటె అధిక సౌకర్యాలు అనుభవిస్తున్నారు:- కీలక సంస్థలలో ఉద్యోగాలు నిర్వహిస్తున్నారు గనుక చక్కగా సంఘటితమై, ఎప్పటికప్పుడు తమకు ఇంకా ఎక్కువ వేతనాలూ, సౌకర్యాలూ కావాలని సమ్మెలూ వగైరాలు చేసి జాతీయజీవితాన్ని స్థంభింపజేయగలరు:- ప్రభుత్వం రెక్కలు విరచి, కావలసినదంతా పిండుకోగలరు:- వాళ్ళకుకావలసిన మొదటిదీ, అఖరుదీ తమ స్వప్రయోజనం:- తమస్వీయోన్నతి:- తక్కిన దేశం గంగపాలైనా వాళ్ళకు వరవాలేదు:- ప్రైవేట్ రంగం స్వార్థంతోనూ అంతులేని తృష్ణతోనూ నిండిపోయిందంటే అది విషయాంతరం:- కాని, బాధ్యతాయుతమైన పబ్లిక్‌రంగం, ప్రభుత్వరంగం నిర్వహిస్తున్న ఉద్యోగులకు దేశంపట్ల విధిగాకొన్ని బాధ్యతలు ఉన్నాయి:- దేశ ప్రయోజనాలను కూలదోసి తమ స్వప్రయోజనాలను సాధించుకొనే హక్కు వారికి నైతికంగా లేదు:- ఐనా ప్రతిసారీ దేశ ప్రయోజనాలకే ఎసరు పెడుతున్నారు:- మొదటినుండీ వాళ్ళనుగారాబం చేస్తున్న ప్రభుత్వంపరిస్థితి విమర్శించేదాకా వాళ్ళను తలకెక్కించుకొని ఇప్పుడు దించడం ఎలాగో తెలియక అవస్థపడుతున్నది:- గతంలోని పొరపాట్లకు ఇవాళ శిక్ష అనుభవిస్తున్నది:- కర్తవ్యం తోచక రకరకాల ఆసనాలు వేస్తున్నది:- రైల్వే సిబ్బందిపట్ల సంఘీభావ ప్రదర్శనకు తక్కిన పబ్లిక్‌రంగాల సిబ్బంది రకరకాల పోకడలు పోయారు:- ఢిల్లీలోని కేంద్ర సిబ్బంది బుధవారం నాడు సామూహికంగా ఉపవాసం ఉన్నారట:- వాళ్లకు ఒకరోజు ఉపవాసం అనేది ఒక వేడుక, ఒక సరదా, ఒకతమాషా అనుభవం:- సామూహికంగా అదొక విందు:- ఇది ప్రదర్శన:- దేశంలో కోట్లాది గోచిపాతరాయుళ్లు అనుదినమూ ఉపవాసాలు ఉంటున్నారు:- వాళ్లు చేసేవి ఉపవాసాలుకావు - విధిలేక, పూటకు పట్టెడన్నంకోసం పస్తులుంటున్నారు:- జరుగుబాటు ఉన్న వాళ్లకి, లేనివారికి తేడా అంతలో ఉంది:- ఎవరిని రంజింపజేయాలని, లేదా ఎవరిలో హృదయ పరివర్తన కలిగించాలని కేంద్ర ఉద్యోగులు ఉపవాసం ఉన్నట్టు? ఓం ప్రథమం వాళ్లలో హృదయ పరివర్తన వస్తే బాగుండును:- జాతీయం చేసిన తర్వాత బ్యాంకులు పనిచేసేతీరు నానాటికీ తీసికట్టుగా తయారైంది:- ఉద్యోగులలో పనిపట్ల అనాసక్తి, ప్రవర్తనలో ఝరుసు తనంపెరుగుతూ వస్తున్నాయి:- అహరహమూ అధిక వేతనాల కోసం అల్లరితప్ప, తమ విధి నిర్వహణలపట్ల అభిరుచి నశించింది:- చివరకు కొన్నిబ్యాంకులు నష్టాలను ఎదుర్కొంటున్నాయని కూడా వినికిడి:- ఆశ్చర్యం ఏముంది? జీవితబీమా కార్పొరేషన్ తీరుతెన్నులు గురించి తెలుసుకొంటే సిగుచేటు:- ఆ మధ్య దేశవ్యాప్తంగా బీమా సిబ్బంది అరాచక ప్రవర్తనకు దిగేసరికి అధికారులు కఠిన చర్యలు తీసుకోవలసివచ్చింది:- అప్పట్లో కల్లోలాన్ని వీక్షించిన ఆలోచనా పరులందరూ జీవిత బీమాసంస్థ అనేది శత్రుపోవడం కంటెఉండడమే దేశానికి ఎక్కువ హానికరంగా పరిణమించినట్లు తెలుసుకోగలిగారు:- కాంతారులు హింసించి, ప్రజాధనాన్ని స్వీయోన్నతికివినియోగించుకోవాలనే సిబ్బంది సంఘానికి బెడదగా పరిణమించారు:- ఇప్పుడు రైల్వే సిబ్బంది హల్లీసకం ప్రారంభించారు:- నాగరిక ప్రవర్తన, విధివిర్వహణపట్ల బాధ్యత సమస్తానికి ఆటవిడుపు నిచ్చి దేశశ్రేయస్సుకే ఎసరు పెడుతున్నారు:- వాళ్ల దుశ్చర్యలకు పక్కతాళంవేసే దుష్టశక్తులు దేశంలో కొల్లలుగా ఉన్నాయి:- పరిస్థితిని ఎలా అదుపులోనికి తీసుకురావాలో దిక్కుతోచని ప్రభుత్వం కాలుగాలిన పిల్లివలెగంతులేస్తున్నది:- చేతులు కాలాక ఆకులుపట్టుకుని ప్రయోజనమేమిటి? మొత్తంమీద సింహావలోకనంచేస్తే ప్రభుత్వ సంస్థలనబడే వాటన్నింటిలోనూ మితిమీరిన తృష్ణా, సంమవ్యతిరేక ప్రవర్తనా పెచ్చుమీరుతున్నాయి:- కార్మికలోకంలో ఎగువమెట్లమీద ఉన్న "తెల్లచొక్కా"ల వారూ, తదితర కార్మికులూ వాళ్లే సకల సౌకర్యాలూ అత్యధిక వేతనాలూ అనుభవిస్తున్నారు:- నిజంగా పేదరికంలో మగ్గుతున్న ఇతర వర్గాలవారు రోజురోజుకూ ఇంకా దరిద్రులవుతున్నారు:- దీన్నే 'కాంగ్రెస్ మార్కు సోషలిజం' అనాలేమో! సత్యంగా ఇరవై సంవత్సరాలక్రితం (1954) ఆవడి మహాసభలో కాంగ్రెస్ పార్టీవారు తమ ఆదర్శం సోషలిసు రాజ్యస్థాపన అని కచ్చితంగా తీర్మానించారు:- సవ్యమైన విధానం అనుసరించి నిజమైన సామాన్యుణ్ణి ఎటువంటి సంఘటితశక్తీ లేని నడిమితరగతులవారిని ఆదుకోవడానికి బదులు ఒక వంక ఉన్నవారినే మరింత ఉన్నవారుగాదేస్తూ, బలహీనులైన కార్మికుల జబర్దస్తీకి లొంగిపోతూ దేశంలో ఒక విపరీత ఆర్థికస్థితి సృష్టించారు - ఇవాళ సంఘం నుండి అత్యధికమైన లాభాలనూ, ప్రయోజనాలనూ గుంజుతున్న దెవరూ ధనబలం ఉన్న వర్గాలవారూ, అక్రమమార్గాలకుబేరులవుతున్నవారూ, సంఘటితబలాన్ని ప్రదర్శిస్తున్న కార్మిక వర్గాలవారూ:- వాళ్లందరిలోనూ అంతులేని తృష్ణా, అవధిలేని స్వార్థం ప్రబలుతున్నది:- కడమంగా దేశాన్నే విస్మరించి, మానవత్వాన్నే కోల్పోతున్నారు:- రాయపూర్‌లో రైల్వే సమ్మె దారులు సాటి ఉద్యోగుల ఇళ్లను తగులబెట్టడానికి ప్రయత్నించారంటే, సమ్మెదారుల భార్యలు సాటి ఉద్యోగుల భార్యలను చావమోదడానికి సిద్ధపడ్డారంటే రాక్షసత్వం ఎంతవరకు వచ్చిందో స్పష్టంగా తెలుస్తున్నది:- జాతిలో క్రియాశీలత కీ, సృజనాత్మకత కీ మానవత్వమూ, సాంఘిక చైతన్యమూ, బాధ్యతా సమస్తమూ హరించి సంఘం ఎక్కడికక్కడ ముక్కలు ముక్కలుగా విడిపోతున్నది:-

చైనాతో స్నేహమే ఇండియా ఆకాంక్ష: ప్రధాని ఇందిర ప్రకటన

న్యూఢిల్లీ, మే 16 (పిటిఐ)

చైనాతో స్నేహ సంబంధాలను భారతదేశం కాంక్షిస్తున్నదని కాని, ప్రస్తుత పరిస్థితులలో అప్రమత్తంగా ఉండటానికి వీలవుతుందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

ఐ గాడేస్ పత్రికా రచయితలు వేసిన వివిధ ప్రశ్నలకు ప్రధాని సమాధానం ఇచ్చారు.

భారతదేశం మొదటినుండీ చైనాతో స్నేహసంబంధాలను ఆకాంక్షిస్తున్నదని. అసియాదేశాలన్నీ సంమదితంగా వ్యవహరించవలసిన కాలం ఇది అని ఇప్పుడు కూడా మేము భావిస్తున్నామని భారత ప్రధాని అన్నారు

ఏదేశమూ రాజ్య విస్తరణకాంక్షలో వ్యవహరించకపోతే అసియా దేశాలలో ఐకమత్యం పెరిగింది ఆ దేశాలు అభివృద్ధిమార్గమేకాక ప్రపంచ అభివృద్ధికి తోడ్పాటు అభించగలదని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

నెలరోజుల్లోగా భారతదేశంతో పాకిస్తాన్ రాయబారసంబంధాలను పునరుద్ధరించుకోవలసివస్తుందని పెకింగ్‌లో తులో కలిసిన పత్రికలనుపై శ్రీమతి గాంధీ తమ అభిప్రాయాన్ని తెలియపరచలేదు భారతదేశం సమాలోచనకు కట్టుబడి ఉండగలదని అమె అన్నారు.

ప్రయాణ కమ్యూనికేషన్స్ సంబంధాలు పునరుద్ధరణకై భారత పాకిస్తాన్‌ల మధ్య జరగనున్న సంప్రదింపులను వసనిసూ దౌత్య సంబంధాల పునరుద్ధరణకు ముందుగా ఉభయదేశాల మధ్య సుహృద్భావం పెరగడానికి ప్రయాణ కమ్యూనికేషన్స్ సంబంధాల పునరుద్ధరణ అవసరమని ప్రధాని అన్నారు.

ఫలక్‌నుమా స్టేషన్ మాస్టర్ రాములు మృతి

హైదరాబాదు, మే 16

మూడు రోజుల కిందట గుండెపోటు కారణంగా పృహతప్పి రైలుపట్టాలపై పడిపోయిన ఫలక్‌నుమా స్టేషన్‌మాస్టర్ శ్రీ రాములు నిన్న రాత్రి అస్పత్రిలో మరణించారని అధికారవర్గాలు తెలియజేశాయి.

నగరంలో ఇళ్లపైపన్ను హెచ్చింపు హానికరం

ఐనార్సిలాల్‌గుప్త వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 16

రాష్ట్ర రాజధాని పరిశీలన సంఘపు రాజ్యసభ మిటి అధ్యక్షుడు శ్రీ ఐనార్సిలాల్ గుప్త నగర మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారికి ఒకలేఖ పంపుతూ కార్పొరేషన్ నగరంలోని ఆస్తులపై పన్నులు హెచ్చించడంవల్ల ముప్పిపొలిటి పాంతంలో గృహనిర్మాణ కార్యక్రమాలు మందగిస్తాయని హెచ్చరించారు.

ఆస్తులపై పన్నులవిధింపులో కొత్తరేట్ల ప్రకారం సంవత్సరంలో దాదాపు నాలుగు నెలల అదే కార్పొరేషన్‌కు వసూలుచేసి యుండడంవల్ల గృహనిర్మాణకార్యక్రమాలు కుంటుపడుతాయని ఆయన అన్నారు.

గృహనిర్మాణంపై పెట్టబడిలో కొంతంగా కూడా సాలుసరి లాభం ఉండడంలేదని పట్టణఆస్తుల గరిష్ఠ పరిమితి నిల్లకూడా గృహనిర్మాణ కార్యక్రమాలు మందగించి పోయాయని, ఈ పరిస్థితిలో కార్పొరేషన్ ఆస్తిపన్నులు హెచ్చించినట్లయితే నగరంలో గృహనిర్మాణ కార్యక్రమాలు మరింత దెబ్బతింటాయనీ ఆయనఅన్నారు

ఒప్పందంపై సంతకాలు

(1వ పేజీ తరువాయి)

విషయంలో అంగీకారం కుదిరిన అంశాలపై ఉభయదేశాలూ సంతకాలు చేసాయి.

ఆనవాళ్లకు సంబంధించిన విషయాలపై సంయుక్త స్థాయిలో సంయుక్త కమిషన్ ఏర్పాటు. సరిహద్దులలో అక్రమ వ్యాపారం నిరోధానికి సత్వరమే ఇంకా చర్చలు గెకొనే నిమిత్తం మూడుస్థాయిలోనే ఉన్నతాధికార కమిటి ఏర్పాటు మొదలైనవి ఉభయదేశాలు గైకొన్న నిర్ణయాలలో ఉన్నాయి.

ఒక దేశంనుండి మరోదేశానికి ముడిపదార్థాలు, ఉత్పత్తుల సరఫరా చేసుకొనే పాలపదిక్షపై జాబితా ప్రకారం పారిశ్రామిక పాజెక్టుల నిర్మాణానికి ఆర్థిక సహకారం ఇవ్వడంపై అవకాశం కలుగుతున్నది

మేఘాలయలోని సుర్మపురాయి సహకారంతో సిమెంటు ఉత్పత్తికి బంగ్లాదేశ్‌లోని చటక్‌వద్ద ఫ్యాక్టరీ; ఇండియాకు యూరియా సరఫరా చేయడానికి బంగ్లాదేశ్‌లో ఎరువుల ఫ్యాక్టరీ; భారతదేశం నుండి సరఫరా అయే ఇనుప ఖనిజంతో బంగ్లాదేశ్‌లో స్టీల్ ఇనుము ఫ్యాక్టరీ ఏర్పాటు ఆ పాజెక్టులో ఉన్నాయి.

అంతకాలానుండి అవస్థలకు రైలుమార్గ నిర్మాణంపై ఉభయదేశాలూ కలసి సర్వే జరపడానికి సంబంధించిన ఒప్పందంకుదిరింది

భారత్ ఎలక్ట్రానిక్స్ సంస్థకై స్విస్ రాడార్ పరికరాల కొనుగోలు

జ్యూరిచ్ స్విట్జర్లాండ్ మే 13

అత్యంతధునిక క్షిపణులకు అమర్చే రాడార్ పరికరాలను కాంబెక్ అనేస్విస్ సంస్థ నుండి భారత్ ఎలక్ట్రానిక్స్ సంస్థ కొనుగోలు చేయనున్నది ఈ పరికరాల ఖరీదు 80 లక్షల స్విస్ ఫ్రాంక్ అని స్విస్ సంస్థ తెలుపుతున్నది.

రక్తపాత రహితమైన వ్యావసాయిక విప్లవం

ఆర్షశాఖ డైరెక్టర్ వేదవ్యాస్ వివరణ

హైదరాబాద్, మే 16

తెలంగాణాలో 1948 కటుమధ్య రైతులు తిరుగుబాటు దృష్ట్యా వ్యావసాయిక ఉపకంలో మధ్యతరగతి రైతు పాత్ర అనే విషయంపై రాష్ట్ర అర్థ శాఖ ఆధ్వర్యంలో బిటన్‌లోని నసెక్స్ యూనివర్సిటి రిసెర్చి స్కాలర్ శ్రీ బారీ పావియర్ ప్రసంగించారు.

ఆర్థికశాఖ డైరెక్టర్ శ్రీ ఇ వేదవ్యాస్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. నగరంలోని రిసెర్చి స్కూలు, యూనివర్సిటి ప్రొఫెసరు పలువురు ఈ కార్యక్రమానికి హాజరైనారు.

భారతదేశంలో వ్యావసాయిక విప్లవంపై తాను చేస్తున్న పరిశోధనను గురించి శ్రీ బారీ పావియర్ వివరిస్తూ రైతులను రకములు. మధ్యతరగతివారు, చిన్నతరహా రైతులు అనే మూడు వర్గాలగా విభజించవచ్చునని అన్నారు. మెక్సికో, మూడు తెలంగాణాలో రైతుల ఆందోళనలో గల పోలికలను ఆయన వివరించారు. ఇటి విప్లవాలకు మధ్యతరగతి, చిన్నతరహా రైతులే మూలకారకులని ఆయనఅన్నారు

శ్రీ బారీ పావియర్ బిటన్ నుండి స్కాలర్‌షిప్‌పై రెండేళ్లపాటు వ్యావసాయిక విప్లవంపై పరిశోధన జరపడానికై భారతదేశం వచ్చారు

ఈ విప్లవంలో జాగీర్‌దార్లు దేశ్‌ముఖ్‌ల పాత్ర బిటన్‌లో తన పరిశోధనాంశాలతో ఆయన పోల్చి చెప్పారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ వేదవ్యాస్ మాటాడుతూ గిరిజనుల ఆందోళనకు ఆకారణాలైన విశాఖపట్టణం, తూర్పు గోదావరి, ఖమ్మం జిల్లాలలో భూసంస్కరణంపై తాను ప్రభుత్వానికి అందజేసిన నివేదికలోని కొన్ని అంశాలను తెలియ జేశారు.

అల్లూరిసీతారామరాజు లేవదీసిన రంపపితూరి ఉద్యమం ముఖ్యంగా గిరిజనులకు సంబంధించిన వ్యావసాయిక విప్లవమేనని ఆయన అన్నారు

శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో నక్సలైట్ ఉద్యమానికి కూడా వ్యావసాయిక వెనుకబాటుతనమే కారణమని ఆయన వివరించారు.

అల్లూరి సీతారామరాజు లేవదీసిన ఉద్యమంలో 1922-23లో రెవెన్యూ అధికారి మూథర్ ఫోర్డ్ ఉద్యమంలో పాలొన్నవారిని గిరిజనులు చంపివేసినదనీ, ఎంతో రక్తపాతం జరిగినా అప్పుడు సాధించలేని దానిని ఇప్పుడు 1978 లో శ్రీ సరీన్ అధిపత్యంలో గిరిజనులకు లభింపజేసే వీలుకలిగిందని. తానుస్పెషల్ ఆఫీసర్‌గా ఉండగా ఒక లక్షా యాభై వేల ఎకరాల భూమిని గిరిజనులకు పంచిపెట్టామని శ్రీ వేదవ్యాస్ చెప్పారు

రక్తపాత రహితమైన వ్యావసాయిక విప్లవం ఈనాడు పొద్దుపోతున్నదని సోషలిజం గమ్యంగా మేధావులలో కన్పిస్తున్న విప్లవం దీన్ని సాధించగలుతున్నదని శ్రీ వేదవ్యాస్ అన్నారు

శ్రీ బారీ పావియర్ తాను ఉపన్యసించడానికి అవకాశం ఇచ్చిన శ్రీ వేదవ్యాస్‌కు కృతజ్ఞత తెలియజేసూ తన పరిశోధనకు పూర్తిరూపం ఇవ్వడంలో శ్రీ వేదవ్యాస్ వివరించిన విషయాలు తప్పక దృష్టిలో ఉంచుతుంటానని చెప్పారు.

అర్థశాఖ రిసెర్చి అఫీసర్ శ్రీ ఎస్ ఎ కయూమ్ సభకు స్వాగతం చెప్పారు. శ్రీ తియాఉద్దీన్ అహమ్మద్ వందన సమర్పణ చేశారు.

నిలిచిపోతున్న బస్సులు

అయ్యా:

ఆర్ టి సి ఆపరేటర్ మానేజరుగా శ్రీ అజిత్‌సింగ్ పదవీబాధ్యతలు స్వీకరించిన తరువాత, బహుశా కార్పొరేషన్ చరిత్రలో మొదటిసారిగా 2 కోటి 80 లక్షల రూపాయల లాభం వచ్చింది ఇందుకు శ్రీ అజిత్ సింగ్ అభినందనీయులు కేవలం పనూ కృషి పెంచడానికి కృషిచేయటమేకాకుండా పాలనావ్యవస్థలోని అవినీతిని, జాప్యాన్ని తొలగించడానికి కూడా ఆయన కృషిచేస్తున్నారు

ఐతే ఆర్ టి సి సిబ్బంది ప్రయాణీకులు ఎదుర్కొంటున్నారు. పనిచేయడం మాత్రం మారలేదు లగేజి విషయంలో అమాయకులైన ప్రయాణీకులను బాధించడం జరుగుతున్నది అందుచేత ప్రతిబస్సులోనూ లగేజిరేట్లను తెలిపే బోర్డు ఉంచితే అందరికీ రేట్లు తెలిసిపోయి సౌకర్యంగా ఉండగలదు

ఇక - బస్‌లు పెయిలవడం - టైరు పంచర్ అయిగాని, లేక అలాటి యాంత్రిక సంబంధమైనదిగాని ఎవరూ బాధ్యులు కాని, కేవలం డీసెల్ అయిల్ లేకనో లేక బ్రేక్ ఆయిల్ లేకనో పెయిల్ చేయడం జరగుతున్నది ఉదాహరణకు ఈ నెల 25న మహబూబాబాద్ హైదరాబాద్ పాసెంజరేని మధ్యాహ్నం 1-15 గంటలకు పెద్దకేశర్ బస్సుల్ మధ్య పెయిల్ చేశారు. కారణం డీసెల్ ఆయిల్ బయోటపడం: ఆగిన ప్రదేశం అడవిగా ఉన్నది. బెట్లు లేవు నీరు అసలేలేదు నిప్పులు చెరుగుతున్న ఎండ! ఇవన్నీ తుంటలో దాదాపు గంటసేపు బాధపడతాత్పాత మరొక బస్సొస్తుంది, అందులో ప్రయాణం చేసి గమ్యం హైదరాబాద్ చేరుకొన్నాము ఉదయం 4.30 నిముషాలకు బయల్దేరి ఈబస్సులో మహబూబాబాద్‌లో ఎక్కిన పాసెంజరు గతి ఏంకావాలి?

కనక, ప్రతి బస్సు బయల్దేరేటప్పుడు చెక్ చేయటాన్ని గట్టిగా పర్యవేక్షణ చెయ్యాలనీ ఆయిల్ కొరత కారణంగా బస్‌లు ఆగిపోకుండా అత్యంత శ్రద్ధవహించాలనీ, ఆర్ టి సి అధికారులను ప్రతికాముకంగా కోరుతున్నాను

ఎస్. రామచంద్రరాజు

వెల్మశాల.

* * *

రామగుండంలో బస్సు షెల్టర్ ఆవశ్యకత

అయ్యా:

కరీంనగరం జిల్లాలో ప్రముఖ పారిశ్రామిక కేంద్రంగా పేరొందిన రామగుండములో బస్సులు ఆగే మూడుచోట్లలో ఏ ఒక్కచోటకూడా ఇంతవరకు బస్సు షెల్టరు నిర్మించనందున ప్రయాణీకులు ఇబ్బందులకు గురికావలసి వస్తున్నది. పరిశ్రమ ఉద్యోగంపనిమీదగాని, వ్యాపారం సంబంధమైన పనులమీదగాని అనేకమంది ఇటు గోదావరి ఖని, అటు సులానాబాదు, కరీంనగర్ ప్రాంతాలకు తరచూ పనులమీద పెద్ద సంఖ్యలో వెడుతూ ఉంటారు. ఇక్కడ బస్సులుకూడా దెముతురావు బస్సులువచ్చేవరకు మగతారు ఎండలో నైనా వర్షములోనైనా ఎలాగో తడుచుకొని నిలబడతారు. కాని వింత, అదేమరి హార్పోవడానికి చోటులేక నిలబడేచోటలో కాలా అవస్థలకు గురికావలసి వస్తున్నది. ఈ పరిస్థితిని అర్థం చేసుకొని ఆర్.టి.సి. అధికారులు త్వరలోనేబస్సులుఆగే మూడు చోట్లలో ఏ ఒక్క చోటనైనా బస్సుషెల్టరు నిర్మించగలరని ఆశిస్తున్నాము.

చెందిన ఆంజయ్యగౌడు

డి యాదగిరిరాజు

రామగుండం

కరీంనగరం జిల్లా

* * *

'బాసర్'లో దోపిడీలు

అయ్యా.

ఈ మధ్య 'బాసర్'లో దొంగతనములు చాలా జరుగుతున్నవి. ఈ మధ్య అనగా 25.3.1974నాడు ఒకహార్వాడి కుటుంబం వారు 'బాసర్' లోని సరస్వతీ మందిరమునకు వెళారు రాత్రి వేళ కొందరు దొంగలు కత్తులు చూపించి వారి దగ్గర నుండి 12 తులముల బంగారము, నగదు 600 రూపాయలు తీసుకున్నారు అదే రోజున మరొక సంఘటన జరిగినది. గుడి నుండి స్టేషన్‌కు వెళ్లే దారిలో ముగురు దొంగలు ఇద్దరు మనుషులను అటకాయించి వారి దగ్గరి నుంచి వస్తువులు తీసుకొన్నారు ఈ విధముగా 'బాసర్'లో దొంగతనములు దోపిడీలుజరగటం వలన ప్రజలు బాసర్‌కు పోవడం భయపడుతున్నారు.

దుంగాధర్

నిజామాబాద్

భారత బంగ్లా సంయుక్త ప్రకటన

(1వ పేజీ తరువాయి)

కాని సాధ్యమయ్యేనిదానని శ్రీమతి ఇందిరాగాంధీ జోహారు అర్పించారు

భారత-బంగ్లాదేశ్‌ల మధ్య గంగానదీ జలాల పంపిణీ సమస్య పరిష్కారానికై గైకొనవలసిన చర్యలు గురించి అంగీకారం కుదిరినప్పటికి పరిష్కారం ఈ సంతకపు రాంతానికి లభించి పడింది.

పరిష్కారానికి ప్రాజెక్టుకు సంతకపు రాంతంలోగా ప్రారంభిస్తామని జరగవలసి ఉన్నది. అలాగా ఉభయదేశాలకు ఆమోదయోగ్యమైన అంగీకారానికి రావడానికి భారత, బంగ్లాదేశ్ ప్రధానులు తమ దృఢ సంకల్పాన్ని నేడు వెలిబుచ్చారు. గంగానదిలో నీటిమట్టం కనిష్ఠస్థాయిలో ఉన్నకాలంలో కలకత్తా రేవు అవసరాలను, బంగ్లాదేశ్ పూర్తి అవసరాలను తీర్చడానికి తగినంతనీరు లభ్యం కాదనే అంశాన్ని ప్రధానులు ఇరువురూ అంగీకరించారు అందువల్ల ఇరుదేశాల అవసరాలకు కావలసినంత నీటిని నిల్వ చేసుకోవలసిన అగత్యం ఏర్పడుతున్నది. ఆ ప్రాంతంలో ఇరుదేశాలకు కల నీటివనరులను గరిష్ఠ స్థాయిలో వినియోగించుకోవడానికి అనుసరించవలసిన పద్ధతులుగురించి నదీజలాల సంయుక్త కమిషన్ పరిశీలించాలని ప్రధానులు ఇరువురు నేడు నిర్ణయించారు. శ్రీమతి ఇందిరాగాంధీ 1972లో ఢాకా పర్యటించిన సందర్భంగా నదీజలాల సంయుక్త కమిషన్ ఏర్పడింది. నదీజలాల విషయంలో ఇరుదేశాల అవసరాలను తీర్చడానికి సంయుక్త కమిషన్ తగిన సిఫారసులు చేసుందని భారత-బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటన తెలుపుతున్నది. అయితే ఈ కార్యక్రమం పూర్తి కావడానికి కొన్ని సంవత్సరాలు పట్టవచ్చునని భావిస్తున్నారు.

సరిహద్దుల నిర్ణయ సమస్య

ప్రధాని మంత్రులు ఇరువురు చర్చించిన మరో ముఖ్య విషయం భారత-బంగ్లాదేశ్ సరిహద్దుల నిర్ణయానికి, పరగణాలకు సంబంధించినది 30 చదరపుమైళ్ళ విస్తీర్ణంతో పదమూడువేల జనాభాకల భారతీయ పరగణాలు బంగ్లాదేశ్‌లో ఉన్నాయి. భారతదేశంలోని బంగ్లాదేశ్ పరగణాలు 19 చదరపుమైళ్ళ విస్తీర్ణం, 11 వేల జనాభా కలిగి ఉన్నాయి

ఈ పరగణాల జనాభాను పరస్పరం బదలీ చేసుకోవడం ఎంతవరకు సాధ్యమవుతుందో విషయాన్ని ఇరువురు ప్రధానులు, మంత్రివర్గాలు సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తున్నది పరగణా ఏదేశానికి బదలీ అయితే ఆదేశం పౌరసత్వం పొందడానికి అవకాశం కల్పించడంవలనట కానిస్తున్నారు. అయితే ఈ కార్యక్రమం పూర్తి కావడానికి కొన్ని సంవత్సరాలు పట్టవచ్చునని భావిస్తున్నారు.

బంగ్లాదేశ్‌కు 41 కోట్ల రుణ సహాయం

న్యూఢిల్లీ, మే 16 (పిటిఐ)

భారతదేశం బంగ్లాదేశ్‌కు మూడు రుణాలను ఇస్తున్నది వీని మొత్తం విలువ 41 కోటు. ఇందులో ఒకటి భారతదేశం నుండి బంగ్లాదేశ్ దిగుమతి చేసుకొనే నిర్దిష్టసామగ్రి కోసం బంగ్లాదేశ్‌లోని జనతాబ్యాంకు, బంగ్లాదేశ్ శిల్పాభివృద్ధికు, బంగ్లాదేశ్ శిల్ప రుణ సంస్థకు భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు 26 కోట్ల రుణాన్ని ఇస్తున్నది.

మిగతా రెండు రుణాలను భారత ప్రభుత్వం బంగ్లాదేశ్ ప్రభుత్వానికి ఇస్తున్నది బంగ్లాదేశ్‌లో ఆధునిక జౌళి మిలుం ఏర్పాటుకై భారతదేశంలో తయారయ్యే జౌళి యంత్రాలు కొనుగోలుకు అరకోట్ల రుణం భారతదేశంలో తయారయ్యే కొన్ని సరుకుల దిగుమతికి పదికోటి రుణం.

ఈ మూడు రుణాలకు సంబంధించిన ఒప్పందాలపై నేడు సంతకాలు జరిగాయి.

రైళ్ళరాకపోకల పరిస్థితి

(1వ పేజీ తరువాయి)

తగుమాత్రంగా వేరవేయగలిగాయి.

బొగ్గు ఆహారధాన్యాలు, పెట్రోలియం వస్తువులను తీసుకువెళ్ళే కొన్ని ప్రత్యేక రైళ్ళనుకూడా నడిపారు

బిలాయ్ యార్డ్‌లో పని మామూలు పద్ధతిలో జరుగుతున్నది

ఉత్తర రైల్వేలోని తుగ్లక్ ఆబాదియార్డ్‌లో పరిస్థితి మెరుగైనది మధ్య రైల్వే నుండి 16 రైళ్ళను స్వీకరించినది. దీంలో ఆరు రైళ్ళు పెట్రోలియమ్ తీసుకొని వస్తున్నవి

అనిపిస్తిబ్బందిలుండుటలో ఉన్నందున నేడు 14 దూర ప్రయాణపు రైళ్ళను రాలగు ప్యాసింజర్ రైళ్ళను నడిపవారం బి.వారు.

వీటిలో ముఖ్యమైన రైళ్ళ పేరు ఇవి: ఢిల్లీ లక్నో ఎక్స్‌ప్రెస్. సౌత్ బీహార్ ఎక్స్‌ప్రెస్ వాల్వాడ్ బరోడా ప్యాసింజర్ ఉదయపూర్ అహమదాబాద్ ప్యాసింజర్. ఆగ్రాపోర్ట్ - అహమదాబాద్ ఎక్స్‌ప్రెస్ జైపూర్ వరకే నడుస్తుంది.

హౌరా-ఆగ్రా ప్యాసింజర్ రేపటినుండి నడుస్తుంది

దేశంలోని పలుచోట్ల విధేయులైన కార్మికులను బెదరించిన సంఘటనల గురించి వార్తలు వచ్చాయి బాలాపోట్ల విద్రోహక చర్యల గురించికూడా వార్తలందాయి

లోటాలో వర్క్‌షాపులకు వెడుతున్న కార్మికులను 20 మంది మహిళల గుంపు అడ్డుకొనినదినది.

మధురైలో మధురైలాల కన్వీనర్ శ్రీ గాజరత్నమును నేడు అరెస్టు చేశారు. శ్రీ గాజరత్నమును నిన్నటే ఉద్యోగంలోనుండి తొలగించారు.

ఢిల్లీలో 100 మంది సమ్మెదారులకు చార్జిషీట్లు ఇచ్చారు. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో 30 మందికి చార్జిషీట్లు ఇచ్చారు.

మరికొన్ని వాటర్‌గేట్ రికార్డులకై సమన్లు

అమెరికా పార్లమెంటరీ కమిటి నిర్ణయం

వాషింగ్టన్, మే 16 (యుపిఐ)

వాటర్‌గేట్ వ్యవహారంపై అధ్యక్షుడు నిక్సన్ సంభ

163మంది బాల నేరస్థుల నిర్బంధం

హైదరాబాద్, మే 16 (ఎ ఎన్.ఎన్.)

1973-74 సంవత్సరం మొదటి అర్ధభాగపు వెలంకాలంలోపు 598 మంది బాలలను 42మంది బాలికలను బాలనేరాల నిరోధకశాఖ పోలీసులు నగరంలో పట్టుకున్నారు వీరిలో 80మంది కర్ణాటక, 19 మంది మహారాష్ట్ర ముగ్గురు తమిళనాడు ఒక్కరు ఉత్తర ప్రదేశ్, ఒక్కరు బెంగాల్ రాష్ట్రానికి చెందినవారు 88 మంది రాష్ట్రంలోని వివిధజిల్లాలనుండినగరానికివచ్చారు.

1974 ఏప్రిల్ నెలలో 168 మంది బాలబాలికలను పట్టుకున్నారు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎస్ ఎన్ ఎ. దొర తాయత్వాన యీ శాఖ ప్రజోపయోగకరమైన సేవచేస్తున్నది.

చంద్రశేఖర్‌కు కలసివచ్చిన అదృష్టం

న్యూఢిల్లీ, మే 16 (పి టి ఐ)

పార్లమెంట్ సభ్యులు శ్రీ చంద్రశేఖరుకు అదృష్టం కలసివచ్చి పన్ను చెల్లించవసరంలేని నగదుబహుమతి లభించినది

ఎగవేసినపన్ను వసూలుచేయడానికి దారితీసిన సమాచారం అందచేసినందుకుగాను ఆదాయంపన్ను శాఖ అధికారులు యీ బహుమతి పంపించారు

గుజరాతీపత్రికసంస్థలో పనిచేసే తీరను పరిశీలించి, వారి కార్యకలాపాలను ఏపారంగ పరిశీలించారికి సహాయం చేయడానికి ఒక నిధిని ఏర్పాటు చేయడానికి యీ సొమ్మును వినియోగించనున్నట్టు శ్రీ చంద్రశేఖర్ చెప్పారు.

తమ యీ శాఖాకింద మరికొంత సొమ్ము లభించగలదని దాని కూడా నిధికి బహుమతిగలదని శ్రీ చంద్రశేఖర్ చెప్పారు

కొంతకాలం కింటట నిధిసంస్థల పన్ను ఎగవేతను గూర్చి తాను పార్లమెంటులో చేసిన దుమారం వలితమే ఇన్ కమ్ టాక్స్ విధానికి తాను దీనిపై విశదపరచిన పత్రాన్ని సమర్పించడం. ఆ తరువాత శ్రీ కె. ఆర్. గణేశ్ లోక్‌సభలో 1972లో ఒక ప్రకటనచేసూ వారి ఆదాయం పన్ను లెక్కలను తిరగతోడగలమని చెప్పడాన్ని గూర్చి శ్రీచంద్రశేఖర్ గుర్తు చేశారు.

ఆదాయంపన్ను చట్టం కింద ఇచ్చి సమాచారం అందజేసిన వారికి సానూలైనపన్నులో పదిశాతం బహుమానం లభిస్తుందని, దానిని రహస్యంగా ఉంచుతామని అయన చెప్పారు

అయితే పన్నులు ఎగవేసి వారిగూర్చి అధికారులకు తెలియచెప్పడం, సమాచారం అందజేయడంలో ఇతరులను ప్రోత్సహించవలే ఉద్దేశంతో దాని ప్రకటన చేసున్నట్లు శ్రీ చంద్రశేఖర్ చెప్పారు

చంద్రాపురంలో యువజన సంఘం

చంద్రాపురం, మే 16

పిడిపేట తాలూకా చంద్రాపురంలో యూత్ వర్కర్స్ కిట్ పేరుతో యువజన సంఘాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ సి హెచ్. మల్లారెడ్డి అధ్యక్షుడుగా శ్రీ పి వెంకటరెడ్డి కార్యదర్శిగా శ్రీఎస్. లక్ష్మీనారాయణ కోశాధికారిగా, శ్రీజి జయార్జున ఉపాధ్యక్షుడుగా ఎన్నికయినారు.

గెరిల్లాలనుండి బాలలను విడిపించే యత్నంలో 16 మంది దుర్మరణం

యెరుసలేము, మే 16 (ఎఎఫ్‌పి)

పాలెస్తీనా గెరిల్లాలు 90మంది బాలలను బందీలుగా పట్టుకున్న మాలాట్ గ్రామ పాఠశాల భవనంపై ఇజ్రాయిల్ దళాలు దాడిచేసిన సంఘటనలో 16 మంది మరణించారు. 70 మంది గాయపడ్డారు గాయపడినవారిలో తొమ్మిదిమంది గురిపడ్డారు ప్రమాదంగా ఉంది

ప్రధానమంత్రి శ్రీమతి గోల్డామీర్ నిన్న రాత్రి టెలివిజన్‌లో ఈ వివరాలు ప్రకటించారు మరణించినవారిలో పిల్లలు ఎంతమందో అమె ప్రత్యేకంగా వెల్లడించలేదు

ఇజ్రాయిల్ సైనికులు పాఠశాలభవనంపై దాడి ఆరునిమిషాలసేపు మాత్రమే జరిగినట్లు ఇజ్రాయిల్ టెలివిజన్ మిలిటరీ విలేకరి తెలియజేశారు

ఇరవైముగ్గురు పాలెస్తీనా ఖైదీలను విడిచిపెడతేతను అధీనంలోని 90 మంది బాలలను విడుదల చేస్తామనీ, లేని పక్షంలో బాలలు ఉన్న పాఠశాల భవనాన్ని పేల్చివేస్తామనీ ముగ్గురు గెరిల్లాలు పకటించినమీదట, ప్రెంచి, రుమేనియా రాయబారులద్వారా రాజీ ప్రయత్నాలు జరిగాయి.

గెరిల్లాలు కోరినట్లు పాలెస్తీనా ఖైదీలను విడిచిపెట్టాలనే అనుకున్నామనీ, 90 మంది పిల్లలకు ఎలాంటి ప్రమాదమూ కలగకుండా చూడాలనే ప్రయత్నించామనీ ఇజ్రాయిల్ సైనికాధికారి జనరల్ గురీ చెప్పారు.

ఇజ్రాయిల్ ప్రభుత్వం ఇరవైముగ్గురు పాలెస్తీనా ఖైదీలను విడుదలచేయాలనుకున్న విషయం యదార్థమేనని విలానికి తరందరిని బెన్‌గురియన్ విమానాశ్రయానికి తీసుకువెళ్లడంకూడా జరిగిందనీ ఇజ్రాయిల్ సైనికాధికారి జనరల్ గురీ చెప్పారు.

మితవాద, అతివాద ధోరణులపై బసవపున్నయ్య విమర్శ

(ఆంధ్రభూమి పత్రికి)

హైదరాబాద్, మే 16

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన మితవాద అతివాద పెడధోరణులలో అంతర్భాగంగానే వచ్చినప్పటికీ భారత కమ్యూనిస్టు ఉద్యమంలోని పెడధోరణులకు కొన్ని ప్రత్యేక లక్షణాలున్నాయని మార్క్సిస్టు నాయకుడు శ్రీ మాకినేని బసవపున్నయ్య అన్నారు

మనదేశంలో కమ్యూనిస్టు ఉద్యమంలో సిద్ధాంత విధోతాతరమైన మితవాద పెడధోరణికి మితవాద కమ్యూనిస్టుపార్టీ విధానాన్ని అతివాద అనటానికి నిక్సలైట్ల విధానాన్ని ఉదాహరణలుగా పేర్కొనవచ్చునని అయన అన్నారు.

"విప్లవం-పథం పద్ధతులు- భారతదేశం" అనుదానంపై బిర్లాగ్రౌండ్ రిసెర్చ్ సొసైటీ ఏర్పాటు చేసిన గోష్ఠిలో పాల్గొంటూ శ్రీ బసవపున్నయ్య పై విధంగా అన్నారు

శ్రీ బసవపున్నయ్య విప్లవ పద్ధతులను గురించి చెబుతూ, చైనాలోజీ విపరీతంగా అభివృద్ధి చెందిన విషయాన్ని మరం దృష్టిలో పెటుకోవాలనీ అన్నారు అయితే టెక్నాలజీ ఎంతఅభివృద్ధి చెందినా మనిషి అతని చైతన్యమూ, ఆలోచనేజీవనూ ఇవి చాలా ముఖ్యమైనవనీ, సాంఘిక విప్లవంలో వీటికి చాలా ముఖ్యమైన పాత్రకలదనీ అయన చెప్పారు

మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీకె ఎల్. మహేంద్ర ప్రకటించినూ దేశ పరిస్థితుల విషయంలో తమ పార్టీ అంచనాకు, మార్క్సిస్టుపార్టీ అంచనాకు తేడాగలదని అన్నారు. కమ్యూనిస్టుపార్టీ ప్రస్తుత ప్రభుత్వాన్ని సమర్థిస్తున్నదని భావించడంతప్పని మితవాద అభివృద్ధి నిరోధక శక్తులమనిరోధించాలన్న లక్ష్యంతో మ మేకు మాత్రమే అధికారం పట్టాన్ని కమ్యూనిస్టుపార్టీ బలపరుస్తున్నదని వివరించారు

విప్లవ రచయితల సంఘానికి చెందిన శ్రీ ఎం టి. ఖాన్. భాషాలమధ్యకూడా తమ అభిప్రాయాలు చెప్పారు.

ఢిల్లీ, బొంబాయి పట్టణాలలో నిన్న పత్రికలు వెలువడని స్థితి

న్యూఢిల్లీ, మే 16 (పి. టి ఐ)

ఢిల్లీ, బొంబాయి, మరికొన్ని ఇతర పట్టణాలలో నిన్న భారత్‌బంద్ కారణంగా నేడు ఉదయం వార్తాపత్రికలు వెలువడలేదు

ఢిల్లీ, బొంబాయి పట్టణాలలోనే కాక అహ్మదాబాద్, బరోడా, పూనా మొదలైన పట్టణాలలో వార్తాపత్రికలు వెలువడలేదు కోటకోడ్‌నుండి వెలువడే ఆరు పత్రికలలో ఒకటిమాత్రమే నేడు ప్రచురితమైంది కటక్‌నుండి వెలువడే మూడు పత్రికలు నిన్న వెలువడలేదు. భారీ పండుగ కాలంగా మొన్న ఆ పత్రికల కార్యాలయాలు పనిచేయలేదు.

మద్రాస్‌నుండి వెలువడే అన్ని దినపత్రికలు నేడు ప్రచురితమైనాయి కలకత్తానుండి ఒక్క స్టేట్స్‌మన్ మినహా మిగతా పత్రికలు వెలువడినవి. విజయవాడలో నిజాలాంధ్ర మినహా మిగతా దినపత్రికలు ప్రచురితమైనవి.

న్యూఢిల్లీ, మే 16 (పి. టి ఐ)

1974-75 సంవత్సరానికి కుటుంబ నియంత్రణ పద్ధతులకు సంబంధించి ఇంతకుముందు నిర్ణయించిన లక్ష్యాలను సవరించారు.

సవరించిన లక్ష్యాల మేరకు ఈ సంవత్సరం మూడు 20 లక్షలమంది స్త్రీ పురుషులకు సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేస్తారు. అదు లక్షం మంది స్త్రీలకు "లూపు"లు అమరుస్తారు. 88 లక్షలమంది స్త్రీ, పురుషులకు శస్త్ర చికిత్సలు చేయాలనీ 9 లక్షం మంది స్త్రీలకు "లూపు"లు అమర్చాలనీ ఇంతకుముందు నిర్ణయించారు "నిరోధ్" రబ్బరు తొడుగులు, ఇతరాంతి ఇతర సంతాన నిరోధక పద్ధతులను మూడు 35 లక్షల మంది అవలంబించేలా చూడాలని కూడా సవరించిన లక్ష్యాల పత్రం నిర్ణయించారు.

కుటుంబ నియంత్రణాంగంలో గత సంవత్సరం అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని లక్ష్యాలను ఇలా సవరించారు.

భర్తను సమ్మెచేయమని పురికొల్పనందుకు భార్యపై దౌర్జన్యం

రాయపూర్, మే 16 (పి టి ఐ)

సమ్మె చేయకుండా పనిలోకి వెళుతున్న ఇద్దరు రైల్వే ఉద్యోగుల ఇళ్లను, పేలుడు పదార్థాల సహాయంతో తగులబెట్టడానికి సమ్మెదారులు విఫల ప్రయత్నం చేసినట్లు పోలీసు వర్గాలవారు తెలియజేశారు ఈ సంబంధంలో అనుమానితులు కొందరిని పోలీసులు నిర్బంధించి, ప్రశ్నిస్తున్నారు.

భర్తను సమ్మెకు పురికొల్పడానికి నిరాకరించిన ఒక మహిళను సమ్మెదారులు కొందరు దౌర్జన్యం చేసిన సంఘటనను గురించి కూడా పోలీసులు తెలియజేశారు దౌర్జన్యం చేసిన ఇద్దరు స్త్రీలూ, వారి భర్తలూ నిన్న రాత్రి ఈ సంఘటన జరిగినప్పటి నుండి కనిపించడం లేదు.

బ్యాగన మున్మాతు కార్ఖానాలో నిన్న పదమంది మాత్రమే పోలుగా నేడు తొమ్మిది వందలమంది హాజరైనారని శీలా కలెక్టర్ శ్రీ ఆర్ ఎస్. వైద్య పత్రికా ప్రతినిధికి చెప్పారు. నిన్న గైర్హాజరైన ఉద్యోగులను తగులబెట్టడానికి ప్రయత్నించిన కారణంగా, అటువంటి సంఘటనలు నమ్మకం నేడు వందలమంది పనిలోకి వచ్చినట్లు ఆయన వివరించారు నిన్న రాత్రి సంఘటనకు ఎవరెవరు బాధ్యులో తెలుసుకోవడం కష్టమైందనీ అ వ్యక్తులు తమ క్వార్టర్లను అధికారులకు కిరాయిలకు ఇతరులకు ఇచ్చి తాము ఎక్కడెక్కడో ఉండటం వల్ల వారిని పట్టుకోవడం కష్టమౌతున్నదనీ ఆయన చెప్పారు.

బిలాస్‌పూర్ రాయపూర్ దినపత్రికలో తిరిగి సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని అధికారవర్గాలవారు చెప్పారు.

రాయపూర్ ఆగ్నేయ రైల్వే సిబ్బంది సమాఖ్య అధ్యక్షుడు శ్రీ బాబీరావును పోలీసులు నేటి ఉదయం అరెస్టు చేసారు.

భద్రాద్రిరామాలయ ఆదాయం 12 లక్షలు

భద్రాచలం, మే 16 పి.టి ఐ)

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ధర్మకర్తల కోర్టు ఇటీవల ఇక్కడ సమావేశమై శ్రీమాన్ తిరుమల పరాయణ జీయర్‌స్వామి, దేవస్థానం పునరుద్ధరణకు చేసిన ప్రతిపాదనలను ఆమోదించారు. శ్రీ అల్లూరి మూర్తిరాజు అధ్యక్షత వహించారు

1978-74 సంవత్సర కాలంలో రామాలయం ఆదాయం 11 లక్షల 80 వేల రూపాయలు.

గుంటూరువద్ద కారు నలుగురికి ఢీకొనగా ముగ్గురి దుర్మరణం

(ఆంధ్రభూమి పత్రికి)

హైదరాబాద్, మే 16

నేటి ఉదయం వేకువజామున గుంటూరు వద్ద ఒక కారు ఢీకొనగా ముగురు తనిపోయారు; ఒకరు గాయపడినారు

ఇక్కడికి అందిన సమాచారాన్ని అనుసరించి విజయవాడ నుండి వస్తున్న ఈ కారు రోడు పక్కన వేసిన ఒక మంచానికి గుద్దుకున్నది ఆ మంచంపై కూర్చున్న శ్రీ గాయపడినది ఆ మంచం వద్ద కూడా ఇద్దరు ఇరువురి పెనుండి ఈ కారు వెళ్ళడంతో వారు అక్కడికక్కడే మరణించారు. అక్కడే కూర్చున్న మరొక్క వ్యక్తి పరుగెడ ప్రమాదంనుండి తప్పుకొన ప్రయత్నించాడు కాని అతనికూడా కారు గుద్దుకొనడం తో అతను కిందపడి మరణించాడు కారు తప్పించుకొని వెళ్లిపోయినది గాయపడిన శ్రీ ఆస్పత్రిలో చేర్చారు

కారు ఆచూకీ తీయడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు

గాయనీ గాయకుల సమాఖ్య ఏర్పాటు

హైదరాబాద్ మే 16

ప్రజా నాట్య మండలి పాతం సీనియర్ కార్యకర్త శ్రీ మల్లికార్జున్ అధ్యక్షతన జరిపిన సమావేశములో ఆంధ్రప్రదేశ్ గాయనీ గాయకుల సమాఖ్య అని ఒక నూతన సమస్థను ఏర్పాటు చేసినారు

ఈ సంస్థ కార్యవర్గ సభ్యులుగా ఈ కింది వారిని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు శ్రీ బి సత్యము ఉపాధ్యక్షులు శ్రీ వి ఎస్ ప్రేమానంద్ ప్రధాన కార్యదర్శి శ్రీ బి మల్లికార్జున్ సహాయ కార్యదర్శి ఎం పద్మజాక్ కోశాధికారి శ్రీ ఎం. నాగభూషణము కన్వీనరు శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు ఎ. సుదర్శన్ రెడ్డి ఆర్గనైజరు శ్రీ అర్జునరావు. కృష్ణ

వీరేశలింగం పంతులు స్మారక చిహ్నంగా పోస్టల్ స్టాంపు

కేంద్రాన్ని కోరనున్నటు రాష్ట్ర విద్యామంత్రి ప్రకటన

తిరుపతి, మే 16 పి టి ఐ.

కందుకూరి వీరేశలింగం పంతులు సంస్కర్త స్వర్గీయ కందుకూరి వీరేశలింగంపంతులు సంస్మరణార్థం ఒక పోస్టల్ స్టాంపు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరనున్నదని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎం కృష్ణారావు నిన్న ఇక్కడ అన్నారు

జిల్లా సమాచార శాఖ, శ్రీరామవిలాస సభ సంయుక్త ఆధ్వర్యంలో ఇక్కడ నిర్వహిస్తున్న కందుకూరి వీరేశలింగంపంతులు 125వ జయంతి ఉత్సవాలలో మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు పరిచగిస్తూ పై విషయం చెప్పారు.

కులాంతర వివాహాలను ప్రోత్సహించడం అవసరమని అయన ఈ ఉత్సవాలలో ప్రసంగిస్తూ చెప్పారు.

భద్రాచలం వద్ద వరద

(ఆంధ్రభూమి పత్రికి)

హైదరాబాద్, మే 16

నేటి ఉదయం 9-00 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నదిలో నీటిమట్టం 43.0 అడుగులుగా నమోదయింది. ఇదివరకు 1969 సంవత్సరం జూలై 16 న నమోదయిన 43.0 అడుగుల నీటిమట్టం తరువాత ఇదే అత్యధికం.

వచ్చేఏడాది ఆసియా బ్యాడ్మింటన్ పోటీలు నగరంలో నిర్వహణ

హైదరాబాద్, మే 16 (పి టి ఐ.)

1975వ సంవత్సరం శీతాకాలంలో హైదరాబాద్ నగరంలో నాలుగవ ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలు జరుగుతాయి

ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి శ్రీ అహమ్మద్ హుస్సేన్ నిన్న యీ విషయాన్ని పత్రికా ప్రతినిధులకు తెలుపుతూ గత నెలలో ఢిల్లీలో జరిగిన జాతీయ బ్యాడ్మింటన్ సమావేశం ఈ పోటీల నిర్వహణకు అనుమతి ఇచ్చినదని చెప్పారు.

ప్రపంచ భారతీయ ఒలింపిక్ సంఘాలతో సహా 18 దేశాలు యీ పోటీలో పాల్గొంటాయి

కేన్స్‌లో అంతర్జాతీయ చలన చిత్రోత్సవం

న్యూఢిల్లీ, మే 16

ఈ నెల 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఫ్రాన్సులో జరిగే కాన్స్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో రెండు భారతీయ కథాత్మక చిత్రాలు ప్రదర్శిస్తారు. గరమ్ హవా హిందీ చిత్రం, పదాతిక్ బెంగాలీ చిత్రం ఈ రెండు చిత్రాలను పంపడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలకు పోటీపడుతున్న భారత ప్రతినిధివర్గానికి చలన చిత్రోత్సవ వ్యవహారాల డైరెక్టర్ కార్యాలయానికి చెందిన సమన్వయకర్త శ్రీ జగన్ మురారి నాయకత్వం వహిస్తున్నారు

'జిల్లాకు ఒక ప్రభుత్వ రంగ పరిశ్రమ'

లక్ష్యసాధనకు సాయశక్తులా కృషి చేస్తున్నట్టు రాయలసీమ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రకటన

తిరుపతి, మే 16 పి టి ఐ.

"ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వరంగ పరిశ్రమ" అనేదే తమ నినాదమనీ, ఆ లక్ష్యసాధనకు శాయశక్తులా కృషి చేస్తున్నాననీ రాయలసీమ అభివృద్ధి, ప్రణాళికా సంస్థ చైర్మన్ కె వి నరసప్ప నిన్న ఇక్కడ ప్రకటించారు.

విస్తృతమైన పరిశ్రమల అభివృద్ధి ఆవశ్యకతపై ప్రచార కార్యక్రమానికి నిన్న పారంభోత్సవం చేస్తూ ఆయన పై విధముగా చెప్పారు. విమానాలద్వారా మొత్తం రాయలసీమ ప్రాంతంలో పరిశీలన జరిపించడానికి తీవ్రంగా కృషి చేసామనీ, దానివల్ల ఎక్కడ ఏ ముడిపదార్థం లభించగలదో స్పష్టంకాగలదనీ, మరింతసమర్థంగా పరిశ్రమల ఏర్పాటుకు అది ప్రాతిపదిక కాగలదనీ ఆయన చెప్పారు.

పరిశ్రమలను ఏర్పాటు చేయతలచిన పారిశ్రామికవేత్తలకు తోడ్పడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం చేసినట్టు ఆ సభకు అధ్యక్షత వహించిన పారిశ్రామికశాఖ కార్యదర్శి ఎస్. ఆర్. రామమూర్తి చెప్పారు మరింత అధిక సంఖ్యలో పరిశ్రమల ఏర్పాటుకు ఇప్పుడు రాష్ట్రంలో చాలా అనువైన వాతావరణం ఉన్నది వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సాధనకు లభించే కేంద్ర సహాయం నుండి కొత్త పరిశ్రమల ఏర్పాటుకు ఉదారంగా విధులు లభింపచేయవలసిందని శ్రీ నరసప్పను ఆయన కోరారు.

పరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీ కృష్ణన్. జిల్లా కలెక్టర్ రాజారావు కూడా పనిగిదారు 74 లక్షల 80 వేల రూపాయల పెట్టుబడితో 85 పరిశ్రమలను తిరుపతిలో నెలకొల్పబడినట్టు శ్రీ రాజారావు చెప్పారు పరిశ్రమల శాఖ, తదితర విభాగాల అధికారులు ఇక్కడ ఉండి పథకాలను పరిశీలిస్తున్నారు.

హుజూర్‌నగర్‌లో పోలీసుల దౌర్జన్యంపై విచారణకు విజ్ఞప్తి

హైదరాబాద్, మే 16

నల్లగొండ జిల్లా హుజూర్‌నగర్‌లో గత ఏప్రిల్‌లో ఎరువుల లారీని ఆపిన రైతులపై పోలీసులు జరిపిన అత్యాచారాన్ని గురించి వెంటనే తగు చర్య తీసుకోవాలని పార్లమెంటుసభ్యుడు శ్రీ జీవనరెడ్డి సరసింహారెడ్డి ఇదివరకు కేంద్ర హోంమంత్రి శ్రీ చవ్హాన్‌కు వ్రాసిన లేఖలో కోరారు

బాక్‌మార్కెట్ చేసున్న వర్తకులపైనా అత్యాచారాలకు పాల్పడిన పోలీసులపైనా తగిన దర్యాప్తు తీసుకోవాలని పోలీసు సూపరింటెండెంట్‌ను కోరామనీ, అయితే యింతవరకు అట్టి చర్యలేవీ లేకపోవడం వల్ల కేంద్ర హోంమంత్రికి తెలియజేయవలసి వచ్చిందనీ అయన తెలియజేశారు

కమలా మార్కండేయ నవలకు బహుమతి

న్యూఢిల్లీ, మే 16

'టువర్డిన్స్' నవలను రచించిన శ్రీమతి కమలా మార్కండేయకు ఇంగ్లీషుభాషా సాహిత్యాలకు సంబంధించి బహుమతి లభించింది ఇంగ్లాండులో నివసిస్తూ, ఇంగ్లీషు మాట్లాడే ఆసియా, ఆఫ్రికా దేశాలకు చెందిన వారికి ఈ బహుమతి పోటీకోసం అర్హతఉంది ఒక సంవత్సరంలో ఇంగ్లీషుభాషలో ప్రచురించబడిన ఉత్తమ గ్రంథానికి ఈ బహుమతి లభిస్తుంది

శ్రీమతి మార్కండేయ రచించిన "టువర్డిన్స్" నవలకు ఈ బహుమతి లభించింది. బహుమతి మొత్తం 2000 డాలరు.

శ్రీమతి మార్కండేయ భారతదేశంలో జన్మించారు. భారతదేశంలో విద్యాభ్యాసం చేసి, ఇప్పుడు లండన్‌లో ఉంటున్నారు.

టోకు ధరల సూచి

న్యూఢిల్లీ, మే 16

అధికారిక టోకుధరల సూచి 1974 ఏప్రిల్ 20వ తేదీతో అంతమైన వారంలో 1982 మార్చితో అంతమైన సంవత్సరంలో 100 పాయింటు ప్రాతిపదికగా తీసుకొంటే 288.8 పాయింటుకు అంటే 0.7 శాతం పెరిగింది ఇది అంతకు ముందువారంలో 284.4 పాయింట్లు మాత్రమే ఉన్నదని అయితే ఈసూచి అంతకు ముందునెలలో కంటె 1.2 శాతం, అంతకుముందు సంవత్సరంలో కంటె 27.9 శాతం ఎక్కువగా ఉన్నది.

ప్రపంచ నిపుణుల పట్నం సందర్శన

విశాఖపట్నం, మే 16

ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ నిపుణులు మొన్న కళింగ పట్నం సమీపంలోని బందరువాని పేట వద్ద జేసలు పట్టే తుపడవల హార్బర్ నిర్మాణానికి ఎంపికచేసిన స్థలాన్ని సందర్శించారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీ టి మునివెంకటప్ప మత్స్యశాఖ డైరెక్టర్ శ్రీ పద్మనాభరావ్ అకౌంట్స్ డైరెక్టర్ శ్రీ నాగరాజారావ్ కూడా నిపుణుల వెంట ఉన్నారు.



1 పోలియో
2 పక్షవాతం
3 మస్క్యులార్ డిస్ట్రోఫీ
4 మెదడుకు పక్షవాతం
5. మానసిక వికారలోపము
6 పార్కిన్‌సోన్ వ్యాధి
7. నడుం నొప్పి, కీళ్ళవాపులు, వాత రోగము, కాంతి నొప్పులు

వ్యాధిగ్రస్తులు, అమెరికాను దర్శించియున్న మరియు అర్యావర్త పోలియో ఆశ్రమ్, న్యూఢిల్లీ 110015 చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం ఎ. లిసిగాబ్యాక్ ధన్వంతరిని ఢిల్లీ మరియు మహారాష్ట్రలో మొదట తరగతిలో దర్శించవలసినవారు) సంప్రదించండి.

మైసూర్:- 20-5-74వ తేదీ ఉదయం 9-00 నుండి 12.00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 2.00 నుండి 3.00 గంటల వరకు హోటల్ దాన్ పకాళ్, గాంధీ స్క్వేర్, ఫోన్: 22821

శెంగుకూర్:-21-5-74 మరియు 22-5-74 వ తేదీలలో ఉదయం 9-00 నుండి 12-00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 2.00 నుండి 4.00 గంటలవరకు నందిని హోటల్ ప్రైవేట్ లిమిటెడ్, 5, నంపంగిరోడ్, ఫోన్:- 74111

మద్రాస్:- 23-5-74 మరియు 24-5-74వ తేదీలలో ఉదయం 9-00 నుండి 12.00 గంటలు మరియు మధ్యాహ్నం 2-00 నుండి 4.00 గంటల వరకు, ఎడ్వర్డ్స్ హోటల్, మైలాపూర్, ఫోన్: 88111

విజయవాడ: 26-5-74వ తేదీ ఉదయం 9.00 నుండి 12.00 గంటలు మరియు మధ్యాహ్నం 2-00 నుండి 4-00 గంటల వరకు, మోడరన్ కేఫ్, గవర్నర్‌పేట ఫోన్: 4682.

హైదరాబాద్:- 26-5-74వ తేదీ ఉదయం 10.00 నుండి 2.00 గంటలు మరియు మధ్యాహ్నం 3.00 నుండి 5-00 గంటల వరకు, తాజ్‌మహల్ హోటల్ 6 గోకుల్ రోడ్ ఫోన్; 40181.

నాగపూర్:- 27-5-74వ తేదీ ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు, సెంటల్ హోటల్, గాంధీబాగ్, ఫోన్, 40078.

బొంబాయి:- 10-6-74 మరియు 11-6-74వ తేదీలో ఉదయం 9.00 నుండి 12.00 గంటలు మరియు మధ్యాహ్నం 2 00 నుండి 4.00 గంటల వరకు హెల్త్ స్కీమ్ రూమ్ నెం.1, ఫస్ట్‌ఫ్లోర్, బిల్డింగ్ నెం. 3, నవజీవన్ కాలనీ, లామింగ్ టనరోడ్

సంప్రదింపు ఫీజు:- రు 35/-లు, చికిత్స బార్జీలు అదనం

ఆర్యావర్త పోలియో ఆశ్రమ్ ఆర్యావర్త భవన్

79-ఇ, కీర్తినగర్, న్యూఢిల్లీ-110015

ఫోను: 584844, 689019, 688685 గ్రామ "POLIO CURE"

కమిషనర్ ఆఫ్ ప్రకాష్ ఎం ఎ, వివిగాబార్క్ ధన్వంతరి అమృత ప్రచురణలు పోలియో మయెలిటిస్ అండ్ ఆయుర్వేద ధర: రు 8-50 ఇంగ్లీషు, రు 8.00 హిందీ పోలియో మరియు మయోపతి రు 2-00 ఆరోగ్యం: రు 2-50.

గమనిక:- నం పరింపులు ఇంగ్లీషు లేదా హిందీలో జరుపవలెను

'వేతనాలలో వ్యత్యాసాల పరిశీలనకు కమిటీ'

ప్రభుత్వ సిబ్బంది విషయంలో మంత్రి ఎమ్. వి. కృష్ణారావు ప్రకటన

తిరుపతి, మే 16 (పి టి ఐ)

ప్రభుత్వోద్యోగుల వేతన వ్యవస్థలోని వ్యత్యాసాలను తొలగించే ఉద్దేశ్యంతో, ఆ వ్యత్యాసాలు పరిశీలనకు ప్రభుత్వం త్వరలో పేరమిచనవర్మ నియమించనున్నది. జూనియర్ కాలేజి లెక్చరర్ వేతనాల స్కేళ్ళను కూడా ఆ కమిషనర్ పరిశీలిస్తారని గత మంగళవారంనాడు చిత్తూరు సభలో ప్రసంగిస్తూ విద్యా మంత్రి ఎమ్ వి. కృష్ణారావు తెలిపారు.

అందువల్ల జూనియర్ కాలేజి టీచర్లు సమ్మెకు పోతామని బెదరించకవసరంలేదని అయన అన్నారు.

పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత పరీక్షలలో అక్రమ పద్ధతులను క్రమశిక్షణా రాహిత్యాన్ని ప్రోత్సహించడమని ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు

పాలెస్తీనా గెరిల్లాలపై ప్రతీకార చర్యలు: గోల్డామీర్ సూచన

టెల్‌అవీవ్, మే 16 (రాయిటర్)

పాలెస్తీనా గెరిల్లాలు ఇజ్రాయిల్ బాలలను నిర్బంధించి, వారిలో కొందరి మరణానికి కారణమైన సంఘటనకు ప్రతీకార చర్యలు తీసుకొంటామని ప్రధాని గోల్డా మీర్ నిన్నరాత్రి సూచనగా చెప్పారు

ఇజ్రాయిల్ సైనికులు పాలెస్తీనా గెరిల్లాల అధీనంనుండి బాలలను విడిపించే ప్రయత్నంలో మొత్తం 16 మంది మరణించడం, 70 మంది గాయపడటం జరిగింది. పసిపిల్లల్నిగాని, పెద్దల్నిగాని, ఒక గ్రామాన్నిగాని, పట్టణాన్నిగాని పాలెస్తీనా గెరిల్లాలు అపహరించ తలపెడితే, వాళ్ళకు తగిన శాస్తి చేయడానికి ప్రభుత్వం అన్ని విధాల ప్రయత్నిస్తుందని ఆమె అన్నారు.

ఖిల్లాకు ఒక ప్రభుత్వ రంగ పరిశ్రమ

లక్ష్యసాధనకు సాయశక్తులా కృషి చేస్తున్నట్టు రాయలసీమ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రకటన

తిరుపతి, మే 16 పి టి ఐ.

"ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వరంగ పరిశ్రమ" అనేదే తమ నినాదమనీ, ఆ లక్ష్యసాధనకు శాయశక్తులా కృషి చేస్తున్నాననీ రాయలసీమ అభివృద్ధి, ప్రణాళికా సంస్థ చైర్మన్ కె వి నరసప్ప నిన్న ఇక్కడ ప్రకటించారు.

విస్తృతమైన పరిశ్రమల అభివృద్ధి ఆవశ్యకతపై ప్రచార కార్యక్రమానికి నిన్న పారంభోత్సవం చేస్తూ ఆయన పై విధముగా చెప్పారు. విమానాలద్వారా మొత్తం రాయలసీమ ప్రాంతంలో పరిశీలన జరిపించడానికి తీవ్రంగా కృషి చేసామనీ, దానివల్ల ఎక్కడ ఏ ముడిపదార్థం లభించగలదో స్పష్టంకాగలదనీ, మరింతసమర్థంగా పరిశ్రమల ఏర్పాటుకు అది ప్రాతిపదిక కాగలదనీ ఆయన చెప్పారు.

పరిశ్రమలను ఏర్పాటు చేయతలచిన పారిశ్రామికవేత్తలకు తోడ్పడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం చేసినట్టు ఆ సభకు అధ్యక్షత వహించిన పారిశ్రామికశాఖ కార్యదర్శి ఎస్. ఆర్. రామమూర్తి చెప్పారు మరింత అధిక సంఖ్యలో పరిశ్రమల ఏర్పాటుకు ఇప్పుడు రాష్ట్రంలో చాలా అనువైన వాతావరణం ఉన్నది వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సాధనకు లభించే కేంద్ర సహాయం నుండి కొత్త పరిశ్రమల ఏర్పాటుకు అది ప్రాతిపదిక కాగలదనీ అయన చెప్పారు.

పరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీ కృష్ణన్. జిల్లా కలెక్టర్ రాజారావు కూడా పనిగిదారు 74 లక్షల 80 వేల రూపాయల పెట్టుబడితో 85 పరిశ్రమలను తిరుపతిలో నెలకొల్పబడ

రోగులకు, వయోవృద్ధులకు

సంక్షేమ పథకాలు

శ్రేయోరాజ్యంలో సాంఘిక సంక్షేమం అనేది సమాజంలో దాదాపు అన్ని వర్గాల ప్రజలకు శ్రేయస్సు కలిగించేదిగా వుంటుంది దేహదార్ఢ్యంగల సమాజం అందరికీ ప్రాథమిక ఆరోగ్యం, పుట్టుబానిసత్వం శిశు సంక్షేమం, అక్షరాస్యత పెంపుదల, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ప్రత్యేక పౌష్టికాహార కార్యక్రమాలు, కుటుంబనియంత్రణ వంటి కార్యక్రమాల వల్ల సాధ్యపడుతున్నది.

కార్మిక వర్గాలకు అనేక విధాలుగా సాంఘిక భద్రతా సౌకర్యాలు ప్రసాదించి వివిధం అందరికీ తెలిసినదే. దురదృష్టవంతులైన వికలాంగులు, వయోవృద్ధులకు కూడా తగిన విధంగా సహాయం పథకాలకి ప్రభుత్వం సంస్థలు స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రత్యేక పునరావాస పథకాలు రూపొందించి అమలు జరుపుతున్నాయి.

స్వచ్ఛంద సేవా సంస్థలు

మనదేశంలో ముఖ్యంగా స్వాతంత్ర్యోద్యమం, రెడ్ క్రాస్ సొసైటీ, భారతీయ సాంఘిక సేవా మహాసభ, భారత సేవక సమాజ్ వంటి స్వచ్ఛంద సంస్థలు కొన్ని వికలాంగుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా కొన్ని సంక్షేమ పథకాలను ఆదరణలో పెట్టడంలో ప్రముఖపాత్ర వహించాయి. ఈ సంస్థలు కాక దయార్ద్ర హృదయులు కొందరు వ్యక్తిగతంగాకూడా ముందుకువచ్చి వికలాంగుల శ్రేయస్సు కోసం పాటుపడుతున్నారు అఖిల భారత స్థాయిలో పేరు సిద్ధి సంపాదించిన భారతీయ సాంఘిక సేవాసమాజ కేంద్ర సాంఘిక సంక్షేమ వంటి సంస్థలు వివిధ రాష్ట్రాలలోని వైకల్యంగలవారు, మూగ, చెవిటివారు, అందులో అంధులు పాఠశాలలో విరిగురించి ప్రత్యేకంగావున్న ప్రత్యేక ఉపాధికల్పనా కేంద్రంలో యీ కేంద్రం 1962 సెప్టెంబరులో పనిచేయడం ప్రారంభించింది మొదలుకొని 1974 పిబ్రవరి వరకు ఈ మూడు వర్షాల కిందా మొత్తం 4,8[illegible] మంది సమాధానపర్చారు

ఈ పైన పేర్కొన్న కాలంలో మొత్తం 1,488 మందికి ఉద్యోగాలు లభించాయి ఒక్క ఫిబ్రవరి, పదుత్వంలోనే 812 మందికి ఉపాధి సౌకర్యం లభించింది వికలాంగులకు విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు లభించినప్పటికీ వీరిలో పాక్షికంగా సుముఖంగా రూపొందుతున్నవారికి మాత్రమే ఒక తాత్కాలిక వృత్తి శిక్షణా కేంద్రాలు

వికలాంగులకు ప్రత్యేక ఉపాధి కల్పనా కేంద్రాలను ఏర్పాటు చేయడమేగాక విరిగురించి రెండు వృత్తి శిక్షణ పునరావాస కేంద్రాలను కూడా నెలకొల్పడం జరిగింది ఒకటి హైదరాబాదులోను, రెండవది బొంబాయిలోనూ వుంది వికలాంగుల అవసరాలను దృష్టిలో వుంచుకుని వారికి తగినట్లుగా పునరావాస పథకాలను రూపొందించడం అవసరం ఈ కేంద్రాల అందుకు ఉద్దేశించబడ్డాయి. ప్రయోజనకరమైన ఉద్యోగాలలో వికలాంగులను ఎక్కువగా శిక్షణ గావించి వారికి ఉపాధి కల్పించడానికి భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమూ అనేక రాయితీలను యిస్తున్నాయి ఉదాహరణకు మూడవ తరగతి, నాలుగవ తరగతి ఉద్యోగాలవిషయంలో ఏ సంవత్సరాల మేరకు వయోపరిమితిని సడలించడం తోపాటు కేంద్రప్రభుత్వంలోని మూడవ తరగతి ఉద్యోగాలలోనికి ఉపాధికల్పనా కేంద్రాల వికలాంగులను పంపించే విషయంలో ప్రాధాన్యమిస్తాయి. రైల్వేలో మూడవ తరగతి ఉద్యోగాలకు వికలాంగులలో తగిన వారివి భారతీయ రైల్వేల జనరల్ మేనేజర్లే నేరుగా నియమిస్తారు.

రాష్ట్ర ప్రభుత్వ సౌకర్యాలు

రాష్ట్ర ప్రభుత్వం ఆయాశాఖలలో వికలాంగులకు విభిన్నం కొన్ని పోస్టులను పత్యేకించింది విద్యాశాఖలోనూ అంధ పదవీకలలో వివిధ సర్వీసులలో నేరుగా చేర్చుకోవడానికి కేటాయించబడిన గరిష్ఠ వయోపరిమితి మీద మరో 10 సంవత్సరాల వయోపరిమితిని వికలాంగులకు విషయంలో పెంచివేయడం జరిగింది రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆయా దరఖాస్తులను వసూలుచేసే ఫీజును వికలాంగులకు రద్దుచేసింది.

దేశవ్యాప్తంలోని వయోజన అంధులకు శిక్షణా కేంద్రంవారు జారీచేసే సర్టిఫికెట్లను మన రాష్ట్రంలోని ప్రభుత్వరంగంలోనూ ప్రయివేటురంగంలోనూ గల పరిశ్రమలూ కార్యాలయాలలో గుర్తిస్తారు. వికలాంగుల ప్రత్యేక ఉపాధికల్పనా కేంద్రాలకు వెళ్ళడానికి అక్కడినుండి రావడానికి అదే విధంగా ఇంటర్వ్యూలకు హాజరుకావడానికి అక్కడినుండి తిరిగిరావడానికి వికలాంగులకు ప్రయాణ సౌకర్యాన్ని రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ కల్పిస్తోంది.

వృద్ధులకు ఆశ్రయం

మామూలు సాంఘిక సేవా కార్యక్రమాల కింద సాంఘిక సంక్షేమశాఖ సామాజిక రక్షణా పథకాలకు కూడా తగినంత ప్రాధాన్యతను యిస్తున్నది వృద్ధులకు, వికలాంగులకు సంబంధించినదే రెండు ఆశ్రయ గృహాలను ఈశాఖ నిర్వహిస్తోంది. ఒకటి హైదరాబాదులోనూ, వరంగల్ విజయవాడలోనూ ఉన్నాయి హైదరాబాదు ఆశ్రయ గృహంలో 145 మందీ, విజయవాడ ఆశ్రయ గృహంలో 60 మందీ వుండడానికి వీలుంది

ఇవికాక మూడు అనాథశరణాలయాలు హైదరాబాదు, వరంగల్లు, కాకినాడలో, నిర్వహింపబడుతున్నాయి. హైదరాబాదు శరణాలయంలో 65 వరంగల్లు శరణాలయంలో 80 కాకినాడ శరణాలయంలో 60 మంది చొప్పున వుండడానికి వీలుంది వికలాంగులైన మనసు నిరాశ్రయులకు సృద్ధాస్యపు పోషణను యిచ్చే పథకాన్ని ఆయా జిల్లా కలక్టరు యిప్పుడు అమలు పరుస్తున్నారు.

అందరికీ సమాన సాంఘిక న్యాయాన్ని కల్పించడానికి దేశంపూనుకొన్నకారణంగా ముందుముందు యీ రంగంలో మరింత ఎక్కువ బాధ్యత వహించవలసిన అవసరం రాష్ట్రంలోవున్నది. ఈ బాధ్యతలను నిర్వర్తించేందుకై పునరావాస విధానాలనూ, కార్యక్రమాలనూ ఒక కొత్త చైతన్యంతో అమలుపరిచడం అవసరం. వికలాంగులను మరింత ప్రయోజనకరమైన పౌరులుగా రూపొందించేందుకు ఐదవ పంచవర్ష ప్రణాళిక నూతన మార్గాలను కల్పిస్తున్నది అందులో వికలాంగులకు భవిష్యత్తు ఆశాజనకంగా వుండగలదని నిస్సంశయంగా చెప్పవచ్చు.

భాట్టం శ్రీరామమూర్తి

సాంఘిక సంక్షేమ శాఖామంత్రి

రాష్ట్రంలో వరిపంట అభివృద్ధికి ఫోర్డ్ ఫౌండేషన్ సహాయం

ఏలూరు, మే 16 (పి.టి.ఐ.)

ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలోని చిత్తడి భూములలో వరి పంట అభివృద్ధికై 76 లక్షల రూపాయల అప్పుతోకూడిన కార్యక్రమాన్ని ఫోర్డ్ ఫౌండేషన్ చేపట్టినదని పశ్చిమబెంగాల్ సభ్యుడు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ నిన్న ఇక్కడ ప్రకటించారు.

కేరళ లీగ్‌లో విభేదాల పరిష్కారానికి యత్నాలు

వచ్చేవారం ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు

కోజికోడ్ మే 16 (పి.టి.ఐ)

కేరళ ముస్లిం లీగ్‌లో విభేదాలు సర్దుబాటు చేయడానికి పార్టీనాయకుల ఉన్నతస్థాయి సమావేశం వచ్చేవారం ఇక్కడ జరగనున్నది

భారత ముస్లిం లీగ్ వర్కింగ్ కమిటీలోని ముఖ్యులు కొందరు ఆ సమావేశంలో పాల్గొనవచ్చని నేడిక్కడ యూనియన్ మంత్రి సర్దుబాటుగుణాలు నాయకులతో గుండూరావు చర్చలు జరిపిన అనంతరం పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ ఇలా పేర్కొన్నారు

ఉన్నతస్థాయి నాయకులూ ఆ సమావేశంలో పాల్గొనగలరని ఆశిస్తున్నట్లు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన చెప్పారు ఉభయపక్షాలవారూ విభేదాలను తగ్గించడానికి కృషి కొనసాగిస్తున్నానని, పార్టీలో సంక్షోభాన్ని నివారించగలమనే ఆశిస్తున్నానని అయన చెప్పారు

కాంగ్రెస్‌పార్టీలో తనకు సభ్యత్వం లేదని సత్యారెడ్డి ప్రకటన

గద్వాల్, మే 16

గద్వాల మహాయతి సమితి అధ్యక్షుడు శ్రీ డి శ్రీ సత్యారెడ్డి ఒక ప్రకటన చేస్తూ తాను 1972 నుండి ఇప్పటివరకూ కాంగ్రెస్ పార్టీలో ప్రాథమికసభ్యుడనికూడా కానని, కనుక తనను పార్టీనుండి తొలగించినట్టు ప్రకటన వెలువడటం శోచనీయమని వివరించారు

తెలుగుభాషను ఆధునికం చేయవలసిన ఆవశ్యకత

విశ్వవిద్యాలయాల తెలుగు శాఖల అధిపతుల గోష్ఠిలో సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 16

తెలుగు భాషను గిడుగు పునాదులు వేయాలని, ప్రాథమిక పాఠశాలల స్థాయినుండి విద్యార్థులకు తెలుగు నేర్పడంలో ప్రత్యేక శ్రద్ధవహించాలని వివిధ భారతీయ విశ్వవిద్యాలయాల తెలుగు శాఖల అధిపతుల సమావేశం నేడు అభిప్రాయపడింది

తెలుగు అకాడమీ ఏర్పాటుచేసిన ఈ మూడు రోజుల సమావేశానికి పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డైరెక్టర్ వి.రామారావు దీని ప్రారంభోత్సవం చేశారు. అప్పటి పయివారి పాఠశాలల్లో తెలుగు పఠనాన్ని కొంత కలదని తెలుగు బోధనను సమర్థవంతంగా నిర్వహించడానికై ప్రాథమిక పాఠశాలలో కూడా తెలుగు పఠనం నియామకం అవసరమని అయన పేర్కొన్నారు.

ప్రాథమిక విద్యార్థులు నుండి వారు ఉపయోగించే తెలుగు శబ్దకోశాలన్నీ తప్పనిసరిగా సేకరించాలని తెలుగులో అధునిక బోధనాపద్ధతులను ప్రవేశపెట్టాలని అభిప్రాయపడ్డారు తెలుగు భాషను పరిపుష్టం చేయాలని విజయవంతమైన అధికార భాషగా చేయాలనే నామరణం దన్ సూచించారు. ఐదవ పథకాలంలో ప్రాథమిక స్థాయిలో తెలుగు ఉపాధ్యాయులకు పునశ్చరణ తరగతులను నిర్వహించాల్సిన అవసరం కలదని ఈ సందర్భంగా తెలుగు అకాడమీ సహకారం అవసరమని అయన అన్నారు.

ఇంగ్లీషు మీడియం తరగతులపై విద్యార్థులకు గల వ్యామోహాన్ని పక్కనపెట్టి తెలుగు భాషలో తగు పునాదులు వారికి లేకపోవడమే దీనికి కారణమని విద్యార్థులకు తాత్కాలికభావంలో అభిరుచిని కలిగించి మంచి పునాదులను వేసే ఈ పద్ధతిని చక్కదిద్ది వచ్చని విద్యాశాఖ డైరెక్టర్ అన్నారు

తెలుగు అకాడమీ డైరెక్టర్ డాక్టర్ పి ఎస్. ఆర్ అప్పారావు తమ స్వాగత సంగీతంలో తెలుగును అధికార భాషగా ఉపయోగించడానికి దీనిని అధునాతనం చేయవలసిన అవసరం కలదని అన్నారు. అదు సంప్రదాయాల కతీతం తెలుగు అకాడమీని ఏర్పరచినప్పటి నుండి అది నిర్వహించిన కార్యక్రమాలపాలను వివరించారు శబ్ద పాఠ్యగ్రంథాలను అది ప్రచురించిన తని తెలుగు ఉపాధ్యాయులకు పునశ్చరణ తరగతులను నిర్వహించుచున్నదని తెలుగు వ్యవహారిక భాష అభివృద్ధికి కృషి చేస్తున్నదని అయన తెలిపారు

తెలుగు అకాడమీ ప్రచురణలు విశ్వవిద్యాలయాలకు మధ్య సంధాన సంస్థగా పని చేస్తున్నదని తెలుగు లిపి సంస్కరణకు కృషి చేస్తున్నదనీ తెలుగు భాష పరిశోధనా కేంద్రంగా రూపొందడమే దిని లక్ష్యమని డాక్టర్ అప్పారావు పేర్కొన్నారు.

కొత్త అగ్నిమాపక యంత్ర సాధనం

న్యూయార్క్, మే 16

ఎక్కడికైనా తీసుకువెళ్ళడానికి వీలైన దిన్నసైజు అగ్నిమాపక యంత్రాన్ని అమెరికాలో న్యూజెర్సీ కనుగొన్నది ఒకటి అమ్ముతున్నది. దీనిలో వాటర్‌టాంకు, పంపు, హోసుపైపు నాజిల్ ఉంటాయి దీన్ని చిన్నవి వ్యాగనుపై సమిష్టిలో అమర్చవచ్చు. ఇదేకాక ప్రత్యేకమైన పరికరాలతో సరిలేదు.

ఇప్పుడీయంత్రాన్ని అయిదు నమూనాలలో తయారుచేస్తున్నారు. వీటిలో 100 మొదలు 800 గ్యాలనదాకా నీరు పట్టవచ్చు. ఎలాంటిచోటనైనా పనిచేయగల శక్తి ట్యూబులు దీనిలో అమర్చారు ఇది మంచినీటికే, బురద నీటిని కూడాపంపు చేయగలదు.

వీటిలో అధిక పీడనపు పంపులు ఎంతి నీటినైనా లాగగలవు ఎటువంటి అడ్డు తొగగలవు ఒకే సిలిండర్‌తో పని చేస్తాయి. ఇవి ఒక పెట్రోలతో నడుస్తుంది 6 లేక 12 వోల్టుం ఎలెక్ట్రిక్ స్టార్టర్లుగల ఇతర నమూనాలు కూడా తయారు చేస్తున్నారు.

ఊరగాయలకు మసాలా సేకరించుటలో

మీ అమూల్యమైన కాలాన్ని వృధా చేయకండి

సంవత్సరం అంతా ఊరగాయలు మంచి పరిమళ స్వతసిద్ధమైన రుచి కలిగి వుండుటకుగాను కరంగల్ దొరుకుచున్నది ప్రత్యేకంగా తూచుచేయబడిన

మా త్రీమాంగో బ్రాండ్

TRADE MARK THREE MANGO BRAND

మిరపపొడినే ఉపయోగించండి

తయారు చేయు వారు:

స్వస్తిక్ మిర్చ్‌స్టోర్

బేగంబజార్: హైదరాబాద్-12

గ్రామ్: మసాలా: ఫోన్: 41677

(ARTEX)

టెండరు ప్రకటన

నెం. 4198/హెచ్ 17/74

తేది: 9.5.1974

1974-75 సంవత్సరానికి 'క్రిమి సంహారకములకు టెండరు' అని పేర్కొన్నదిగల సీలు వేయబడిన టెండరు స్పెషల్ ఆఫీసర్ (ఆరోగ్యశాఖ) మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ దారుల్షిఫా-500024, అం. ప్ర కార్యాలయంలో 31.5.1974వ తేది మధ్యాహ్నం 3.00 గంటలవరకు స్వీకరింపబడును. టెండర్లు అదేరోజున సాయంత్రం 4.00 గంటలకు (బి ఎస్ టి) హాజరయ్యే టెండరుదారు లేదా వారిచే నియమింపబడిన ప్రతినిధుల సమక్షంలో మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్, ఎం. సి. హెచ్ రే తెరువబడును.

వరుస నెం.	ఐటముల పేరు	కావలసిన ధరావతు పైకం
1.	క్రిమిసంహారకములు	625-00
2.	టీకాలువేసే పరికరాలు, దూది మరియు సిరంజ	125-00

టెండరు ఫారాలు మార్చబడవు. కావలసిన ఐటముల పెర్కొనులు మరియు టెండరు నిబంధనలను తెలియున్న టెండరు ఫారాలను ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్ ఆఫీస్, ఎం.సి.హెచ్, దారుల్షిఫా, హైదరాబాదు-500024 అం. ప్ర. పబ్లిక్ హెల్త్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ దారుల్షిఫా-500024, అం. ప్ర కార్యాలయంలో కాని ఒకటికి రు. 3/-(మూడు రూపాయలు మాత్రమే) చెల్లించి 30.5.1974వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటలవరకు పనిచేయు చోటనైనా పొందవచ్చును. ఎట్టి పరిస్థితిలోనూ టెండరుఫారాలకై చెల్లించినపైకం వాపసు ఇవ్వబడదు. కోటేషన్ ధరావతు పైకం డిపాజిట్‌ను సైడ్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు సిటీ బ్రాంచి, పత్తర్‌గట్టి, హైదరాబాద్‌లో జనరల్-మున్సిపల్ ఫండ్స్-పర్సనల్ డిపాజిట్స్‌కు, చలానాద్వారా చెల్లించాలి చెక్కులు, బ్యాంకు డ్రాఫ్టులు, మరియు పోస్టల్ మనియార్డరు అంగీకరింపబడవు. టెండరువెంట చలానాలు లేదా ధరావతుపైకం డిపాజిట్ మాత్రమే అంగీకరించాలి.

టెండరువెంట సంబంధించిన డిపార్టుమెంటునుండి పొందిన క్రొత్త ఇనకమ్ టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్‌ను జతపర్చాలి లేనట్లయితే టెండర్లు విరాకరింపబడును.

టెండరు అన్నిపన్నులు మరియు తగ్గింపులతోనూ పేర్కొనాలి. ఉత్తర్వులివ్వబడిన కన్‌సెన్‌మెంట్లను టెండరుదారు స్వంతఖర్చుపై దారుల్షిఫా, ఎం. సి. హెల్త్ హైదరాబాదు-500024లో గల కన్సర్వెన్సీ స్టోర్స్‌వద్ద డెలివరీ చేయాలి. టెండరువెంట కాంపిటెన్సీని పంపాలి

పెట్టబడుటకు టెండరును అందజేయాలని అభిలషించేవారు హైదరాబాదుకు వెలువడగల ఫారములు డిమాండ్ డ్రాఫ్టును స్పెషల్ ఆఫీసర్, ఎం.సి.హెచ్. హైదరాబాద్-500024 అం. ప్ర పేరిట పంపాలి

ఎట్టకారణం చూపకుండా అన్ని టెండర్లను పాక్షికంగానైనా లేదా పూర్తిగానైనా తిరస్కరించుటకు స్పెషల్ ఆఫీసర్, ఎం.సి.హెచ్‌కు హక్కుగలదు.

డాక్టర్ సుదర్శనరావు, ఎం. బి బి ఎస్. డి పి హెచ్
మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్, ఎంసి హెచ్

పోర్చుగీస్ మంత్రివర్గంలో సోషలిస్టు, కమ్యూనిస్టుపార్టీల నాయకులకు ప్రాతినిధ్యం

లిస్బన్, మే 16 (రాయిటర్)

పోర్చుగల్ సైనికపాలకమండలియధ్యక్షుడు మాజీవారి అయిన ప్రొఫెసర్ అడెలినో పాల్మాకారోస్ ప్రధాన మంత్రిగా సిలియస్ మ. తివరాన్ని ఏర్పాటు చేసారు

పోర్చుగీస్ సోషలిస్టుపార్టి నాయకుడు దాదాపు కాలం ప్రవాసజీవితం గడిపి ఇటీవల స్వదేశానికి తిరుగుబాటు అనంతరం దేశానికి తిరిగివచ్చిన డాక్టర్ మారియో సోరెస్ నిదే వాంగమం తిగా నియమితులైనారు.

18 సంవత్సరాలపాటు సాగిన జీవితం గడిపి దేశానికి తిరిగివచ్చిన పోర్చుగీస్ కమ్యూనిస్టుపార్టీ జనరల్‌సెక్రటరీ అల్వారో కునాల్ పోర్టుపోలియోలేని మంత్రి అయినారు

భారత నవయువక సంఘం వార్షికోత్సవం

హైదరాబాద్, మే 16

నగరంలోని శ్రీ భారత నవయువక సంఘం 20 వార్షికోత్సవం తేదీలు 17 14 తేదీలలో దిల్సుఖ్‌నగర్‌లోని గోడవర్‌లో జరుగుతాయి.

17న రాష్ట్ర విద్యుత్శక్తిశాఖమంత్రి శ్రీ జి. రామారావు ఈ ఉత్సవాలను ప్రారంభిస్తారు. తెలంగాణా అభివృద్ధిబోర్డు ఛైర్మన్ శ్రీ సి. జగన్నాథరావు నాయనిరును ఆవిష్కరిస్తారు.

పబ్లిక్ లైబ్రరీ డైరెక్టర్ శ్రీ జి మనోహరరావు అధ్యక్షతవహిస్తారు 'థ్రిలెన్యూస్' సంపాదకుడు శ్రీ కె కేశవరావు ప్రభృతులు పాల్గొంటారు.

ఈ సందర్భంగా జరిగే సర్వసభ్య సమావేశానికి శ్రీ కె. హరిదర్శన్ అధ్యక్షత వహిస్తారు.

18న జిల్లా పరిషత్ అధ్యక్షుడు హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎమ్. భాస్కరరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తారు. బహుమతులు పంచి పెడతారు. విద్యాశాఖ డిప్యూటి డైరెక్టర్ శ్రీ టి. వి నారాయణ సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేస్తారు సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ కమల్ ప్రసాద్ కమల్ అధ్యక్షతవహిస్తారు

కాశ్మీర్‌పై చైనావ్యాఖ్య 'మొరటుతరహాజోక్యం' ఇజ్వెస్తియా విమర్శ

మాస్కో, మే 16 (పి టి ఐ)

కాశ్మీర్‌పై పెకింగ్ ప్రభుత్వవ్యాఖ్యలు, భారత ఉపఖండంలో శాంతి భద్రతలు కాపాడడాన్ని భగ్నంచేయడానికి ఉద్దేశించిన "మొరటు తరహా జోక్యం" అని సోవియట్ ప్రభుత్వ దినపత్రిక ఇజ్వెస్తియా నిశితంగా విమర్శించింది.

పాక్ ప్రధాని భుట్టో గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో చౌఎన్‌లాయ్ కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయ హక్కును రాజులపరిపాలనను చైనా ఉపప్రధాని టెంగ్‌సియావో పింగ్ చేసిన వ్యాఖ్యలపై సోవియట్ పత్రిక విమర్శించింది. ఆ విందునుండి భారత దౌత్యాధికారి వాకౌట్ జరిపిన ఉదంతాన్ని కూడా సోవియట్ పత్రిక పేర్కొన్నది

రాష్ట్ర సమాచార శాఖ డైరెక్టర్‌గా శ్రీమతి రాజ్యంసిన్హా

పి వామనరావు రాజీనామాకు ప్రభుత్వ ఆమోదం

హైదరాబాద్, మే 16 (పి.టి.ఐ.)

సమాచార, పౌర సంబంధాలశాఖ డైరెక్టర్, రాష్ట్ర ప్రభుత్వ (జి.ఎ.డి) ఎక్స్‌అఫీషియో సంయుక్త కార్యదర్శి పదవికి శ్రీ పి వామనరావు రాజీనామాను రాష్ట్ర ప్రభుత్వం నేడు ఆమోదించింది.

1969 జూన్ 4వతేదీన శ్రీవామనరావు నియమితులైనారు. ఆ యన పదవీకాలం వచ్చేనెల 30వ తేదీతో ముగుస్తుంది.

సమాచార పౌరసంబంధాలు యాజమాన్యం సమాచారం పౌరసంబంధాల శాఖ యాజమాన్యాలు అని రెండుగా విభజించారు.

సమాచార పౌరసంబంధాలశాఖ డిప్యూటి డైరెక్టర్ శ్రీమతి రాజ్యంసిన్హా, అదేశాఖ డైరెక్టర్‌గాను, రాష్ట్ర ప్రభుత్వ (జి.ఎ.డి) ఎక్స్ అఫీషియో డిప్యూటి డైరెక్టర్‌గాను తాత్కాలికంగా నియమితులైనారు.

సమాచార, పౌరసంబంధాలశాఖ డెప్యూటి డైరెక్టర్ శ్రీ మహారాజ్‌కిరణ్ యాజమాన్యశాఖ డైరెక్టర్‌గాను, రాష్ట్ర ప్రభుత్వ (జి.ఎ.డి) డెప్యూటి డైరెక్టర్‌గా నియమితులైనారు.

విజయ్ మీ కోసమే!

అసాధారణమైన అభిరుచులుగల వారిని కూడ సంతృప్తి పరచగల సిగరెట్. బ్లెండులోను రుచిలోను జయించింది. విజయ్ మీది. ఎల్లప్పుడూ మీదే విజయం.

విజయ్

స్పెషల్ సిగరెట్లు

విజయ పొందడానికి స్థైర్యం చేయండి



CHVS-[illegible]

ఇల్లు అమ్మకం

సోమాజిగూడాలో మంచి స్థితిలో వున్న ఒక పెద్దభవనం (రెండు ఎకరాల స్థలం) అమ్మడానికి గలదు.

సంప్రదించండి:—

ప్రీమియర్ అడ్వర్టయిజింగ్ అండ్ మార్కెటింగ్

ఫోన్: 36951

(Artex)

దివాన్‌దేవుడిలో వేలం అమ్మకము

1974 మే 19వ తేదీ అదివారం ఉదయం 10 గంటలనుండి వర్షించరు. ఫ్రాక్టరీ, అంతరణ వస్తువులు. పెట్రోల్ బాయిలర్లు, తలుపులు, కిటికీలు, కొ రాగే చెదరిన కాక్ పీటు మరియు పెక్కు ఇతర నిర్మాణాత్మక వస్తువులు కెర్ ఆంధ్ర పదేశ్ కెడిన రెండు బీపులు మరియు మంచి రిమ్మింగ్ కండిషనింగ్‌గల 1971 ఫ్యాన్ పోలకలు దిల్లీలో వ్యాన్ ఒకటి బహిరంగ వేలంలో అమ్మబడును. తేదీ 1974 మే 18వ తేదీ శనివారం ఉదయం 9.00 నుండి రాత్రి 7.00 గంటల వరకు ఆస్తి చేరుకొన వచ్చును.

జె. మూసా అండ్ సన్స్
అప్రైజర్
ఫోన్: 44111

(ARTEX)

మూలశంకకు త్వరగా నమ్మకమైన హెడన్‌సా విరసనంతో చికిత్సను పొందండి శస్త్రచికిత్స అవసరంలేదు!

Bensons-[illegible]-TEL

సంప్రదించండి 150 సంవత్సరాలు

డాక్టర్ మాలిక్ ఆర్. ఎమ్. పి.

బలమైన, శక్తి, అన్నివిధములా బలహీనతలను నమ్మకంగాను, ప్రత్యేకంగాను నయం చేయగల నిపుణులు పద్మ శ్రీ 150 సంవత్సరాల నుండి వీరి వంశపారంపర్యమని మరువకండి.

సంప్రదించు వేళలు ఉదయం 9.00 నుండి 1.00 గంటల సాయంత్రం 6.00 నుండి 8.00 గంటలు

మోడరన్ డిస్పెన్సరీ ఫోన్: 61401

మొదటి అంతస్తు నిజాం థియేటరుకి పక్కన నారాయణగూడ హైదరాబాదు. 29